VASANTH KUMAR
Director
QUALITY SERVICE SINCE 1997
Victoria Consultants
Overseas Educational Services
(Australia, Canada, U.K, U.S.A, New Zealand)
1-10-3, Ashok Nagar, Hyderabad-20. INDIA
:91(40) 27628104, 27674007
:victoria.ashoknagar@gmail.com
://www.victoriaoverseas.com
AAERI MEMBER
QEAC No. E334

# ప్రజాప్రశ్న
తెలుగు దినపత్రిక

Host On Your Domain
Hosting / Admin Panel
Page Builder / Social Links
Responsive Design
Advertisement Spaces
Search Engine Optimization
XML Sitemap
Automatic Software Updates
Publish Your Newspaper/Website Online
Contact Us : 9666136456

సంపుటి: 4 సంచిక: 13, పేజీలు - 08
సోమవారం, మే 6, 2024 వెల: 5 రూ/.
Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

## ఐదు ఏపీ గ్రామాలు తెలంగాణలో
# విలీనానికి కాంగ్రెస్ హామీ

### - అసలు ఆ గ్రామాలేంటి.? ఎందుకు తెలంగాణలో కలపాలి.?





**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** 2014లో రాష్ట్ర విభజన జరిగిన తర్వాత ఎన్నికలు జరిగాయి. కేంద్రంలో ప్రభుత్వం ఏర్పడగానే తెలంగాణలోని ఏడు మండలాలను ఏపీలో కలుపుతూ పార్లమెంట్ చట్టం చేసింది. ఈ ఏడు మండలాల ఇష్యూ తెలంగాణలో అప్పుడప్పుడూ రాజకీయం అవుతూ ఉంటుంది. బీఆర్ఎస్ నేతలు బీజేపీపై కోపం వచ్చినప్పుడల్లా తెలంగాణకు చెందిన ఏడు మండలాలు ఏపీకి ఇచ్చారని విమర్శలు గుప్పిస్తూ ఉంటారు. ఏపీలో చంద్రబాబునాయుడు ఆ ఏడు మండలాలను ఏపీలో కలిపితేనే ప్రమాణ స్వీకారం చేస్తానని పట్టుబట్టి కలిపించుకున్నానని చెప్పుకుంటూ ఉంటారు. ఆ ఏడు మండలాలు పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి అత్యవసరం కాబట్టి భద్రచలం పుణ్యక్షేత్రం మాత్రం తెలంగాణలో ఉంచి మిగతా ఏడు మండలాల్ని ఏపీలో కలిపారు. అయితే ఆ ఏడు మండలాలను మళ్లీ తెలంగాణకు తెస్తామని కాంగ్రెస్ చెప్పడం లేదు. కేవలం ఐదు గ్రామాల గురించే చెబుతోంది. ఈ ఐదు గ్రామాల విలీనమే ఎందుకు ప్రత్యేకం.?

**ఏడు మండలాలను ఏపీలో కలిపినప్పటి నుండి ఐదు గ్రామాల సమస్య**

భద్రాచలానికి ఆనుకుని ఉన్న ఐదు గ్రామాలు పిచ్చుకలపాడు, పురుషోత్తమ పట్నం, ఎటపాక,

6లో

## ప్రజ్వల్ రేవణ్ణకి
# బ్లూ కార్నర్ నోటీస్

### - దూకుడు పెంచిన ఇన్వెస్టిగేషన్ టీమ్



**బెంగుళూరు (ప్రశ్న న్యూస్)** లైంగిక వేధింపుల ఆరోపణలు ఎదుర్కొంటున్న ప్రజ్వల్ రేవణ్ణకి బ్లూ కార్నర్ నోటీస్ జారీ చేసినట్టు కర్ణాటక హోం మంత్రి జి పరమేశ్వర వెల్లడించారు. ఆయనపై చర్యలు తీసుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తి స్థాయిలో స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్‌కి సహకరిస్తుందని తేల్చి చెప్పారు. పారదర్శకంగానే విచారణ జరుగుతుందని, ఈ విషయంలో అధికారులకు పూర్తి స్వేచ్ఛనిస్తామని వెల్లడించారు. ఇప్పటికే ఇన్వెస్టిగేషన్ మొదలైనట్టు వివరించారు. అయితే ఆరోపణలు ఎదుర్కొంటున్న ప్రజ్వల్ రేవణ్ణ ప్రస్తుతం పరారీలో ఉన్నారు. విదేశాలకు పారిపోయినట్టు ఇప్పటికే సమాచారం అందింది. అందుకే ఆయనకు బ్లూ కార్నర్ నోటీస్‌లు ఇచ్చినట్టు పరమేశ్వర తెలిపారు. ప్రజ్వల్ రేవణ్ణకి బ్లూ కార్నర్ నోటీసులు జారీ చేసిన మాట నిజమే. సంబంధిత అధికారులు ఆయనను త్వరలోనే పట్టుకుంటారు. వీలైనంత త్వరగా ఆయనను విదేశాల నుంచి భారత్‌కి రప్పించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్ అన్ని ప్రొసీజర్స్‌ని అనుసరిస్తోంది. పద్ధతి ప్రకారమే ఆయనను దేశానికి రప్పిస్తుందని,

6లో

# ప్రతి పేద కుటుంబానికి ఏడాదికి రూ.లక్ష

### - రాజ్యాంగాన్ని రక్షించేది కాంగ్రెస్ పార్టీయేనన్న రాహుల్ గాంధీ

**నిర్మల్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో ప్రజా ప్రభుత్వం ఉందని అధికారంలోకి రాగానే ఇచ్చిన హామీ మేరకు ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అన్నారు. లోక్ సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన నిర్మల్ లో ఆదివారం నిర్వహించిన జన జాతర సభలో మాట్లాడారు. ఈ సందర్భంగా బీజేపీపై విమర్శలు గుప్పించారు. బీజేపీ మళ్లీ అధికారంలోకి వస్తే రిజర్వేషన్లు రద్దు చేస్తుందని పేదల హక్కులను హరించి ధనికుల ప్రయోజనాలే ఆ పార్టీ లక్ష్యమని ఆరోపించారు. రైతులకు రుణమాఫీ చేస్తామంటే మమ్మల్ని ప్రశ్నిస్తున్నారని పెద్దలకు బీజేపీ రుణమాఫీ చేస్తే మాత్రం ఎవరూ నిలదీయడం లేదని అన్నారు. ఈ ఎన్నికలు 2 సమూహాల మధ్య జరుగుతున్నాయని ఓ వైపు రాజ్యాంగాన్ని రక్షించే కాంగ్రెస్, మరోవైపు దాన్ని మార్చే సమూహం ఉందని చెప్పారు. బీజేపీ సంపన్నులకు రూ.16 లక్షల కోట్లు మాఫీ చేసిందని.. ఆ డబ్బులతో దేశంలోని పేదలకు ఒక్కొక్కరికీ రూ.25 వేలు ఇవ్వొచ్చని పేర్కొన్నారు.

**పేద కుటుంబానికి ఏడాదికి రూ.లక్ష**

కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే పేద కుటుంబాలకు ఏడాదికి రూ.లక్ష ఇస్తామని రాహుల్ గాంధీ హామీ ఇచ్చారు. 'మహిళలకు ఆర్థిక సాయం అందిస్తాం. దేశంలో నిరుద్యోగ సమస్య తీరుస్తాం. ప్రతి గ్యాడ్యుయేట్ కు ఉద్యోగం కల్పిస్తాం. 30 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తాం. యువతకు నైపుణ్య శిక్షణ ఇచ్చి ఉపాధి చూపిస్తాం. ఓ ఏడాది

6లో



# కేటీఆర్, రేవంత్ మధ్య చీర పంచాయితీ

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** లోక్‌సభ ఎన్నికలు దగ్గరపడుతున్న వేళ.. తెలంగాణలో ప్రచారం ఊపందుకుంది. ఈ క్రమంలోనే రాజకీయ నేతల మధ్య విమర్శల్లో డోసు కూడా పెరిగింది. ఒకరిపై ఒకరు ఘాటు విమర్శలు చేసుకుంటున్నారు. ఈ నేపథ్యంలోనే సీఎం రేవంత్ రెడ్డి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మధ్య మాటల తూటాలు పేలుతున్నారు. ఒకరిపై ఒకరు ఘాటుగా విమర్శలు చేసుకోవటమే కాదు సవాళ్లు కూడా విసురుకుంటున్నారు. ఈ క్రమంలోనే నిర్మల్‌లో నిర్వహించిన జనజాతర సభలో ప్రసంగిస్తూ కేటీఆర్‌పై రేవంత్ రెడ్డి కొన్ని కీలక వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ ఇచ్చిన ఆరు

6లో



## షర్మిల రాజకీయాల్లోకి వచ్చి
# ఉండకూడదు

### - ఫ్యామిలీ పొలిటికల్ వారసత్వం నాదేనన్న జగన్



**అమరావతి (ప్రశ్న న్యూస్)** వైఎస్ రాజకీయ వారసుడిగా తనకు మాత్రమే గుర్తింపు ఉందని ఏపీ సీఎం జగన్ మోహన్ రెడ్డి అన్నారు. ఒక తరంలో ఒకే కుటుంబం నుంచి ఒకరికి మించి రాజకీయాల్లోకి వస్తే అది అనివార్యంగా కుటుంబంలో చీలికకు దారితీస్తుందని తన సోదరి షర్మిలను ఉద్దేశించి అన్నారు. ఆయన ఓ జాతీయ చానెల్ ఇంటర్వ్యూలో ఈ వ్యాఖ్యలు చేశారు. ఏపీ రాజకీయాల్లో జగన్ ఓ వైపు- మిగతా వాళ్లంతా మరోవైపు అన్నట్లుగా ఎన్నికలు జరుగుతున్న విషయం చూస్తూనే ఉన్నాం. తాను సింగిల్ అంటూ ఆయన కూడా చెప్పుకుంటున్నారు. టీడీపీ-బీజేపీ-జనసేనతో కూడిన మిత్రపక్షాలు ఓ వైపు- జగన్ ఓ వైపు ఎన్నికల్లో హెూరాహెూరీ తలపడుతున్నారు. అయితే ఈ ఎన్నికల్లో ఇంకో ముఖ్య విషయం కూడా ఉంది. జగన్ సోదరి షర్మిల కాంగ్రెస్ పగ్గాలు చేపట్టి తన అన్నకు వ్యతిరేకంగా పోరాడుతున్నారు. మొదట తెలంగాణలో సొంత పార్టీ స్థాపించి ఎన్నికల ముందు వరకూ పోరాడిన షర్మిల అనూహ్యంగా ఆంధ్రలో అడుగుపెట్టారు. తన పార్టీని కాంగ్రెస్‌లో విలీనం చేసి ఈ పార్టీ పగ్గాలు చేపట్టారు. జగనన్న వదిలిన బాణం అని చెప్పుకున్న ఆమె ఆయన వైపే దూసుకు వెళుతున్నారు. జగన్ పాలనతో పాటు తమ కుటుంబంలో జరిగిన చిన్నాన్న హత్య కేసు విషయంలో జగన్ ను టార్గెట్ చేశారు. అయితే దీనిపై పెద్దగా స్పందించని జగన్ ఓ చానెల్ ఇంటర్వ్యూలో మాత్రం వివరంగానే స్పందించారు.

**రేవంత్ ద్వారా చంద్రబాబు ప్రయోగించారు**

షర్మిల కాంగ్రెస్ పార్టీ ద్వారా తనను టార్గెట్ చేయడంలో చంద్రబాబు రేవంత్ పాత్ర ఉందని జగన్ ఆరోపించారు. తెదేపా అధినేత చంద్రబాబు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ ద్వారా షర్మిలను తనకు వ్యతిరేకంగా మలిచారని చెప్పారు.

తన సోదరిలిద్దరూ చంద్రబాబు చెప్పినట్లు నడుచుకుంటున్నారు అని ఆరోపించారు. తమ కుటుంబాన్ని ఇబ్బంది పెట్టిన, తన అన్నను జైలులో పెట్టిన కాంగ్రెస్ పార్టీతో చేతులు కలపడం కన్నా దారుణం ఏముంటుందన్నారు.

**వైఎస్ వారసుడిని నేనే- షర్మిల వ్యాపారం చేసుకోవాలి**

6లో

## బీసీ, ఎస్సీ, ఎస్టీల రిజర్వేషన్లకు
# ప్రధాని మోదీ గ్యారంటీ

### - కాగజ్ నగర్ సభలో అమిత్ షా

**కాగజ్ నగర్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో బీజేపీ ఓటు షేర్ ప్రతి ఎన్నికల్లోనూ పెరుగుతుందని, ఈ లోక్ సభ ఎన్నికల్లో తమ పార్టీ 10 కంటే ఎక్కువ స్థానాల్లో విజయం సాధిస్తుందని కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా ధీమా వ్యక్తం చేశారు. 2014లో తెలంగాణలో ఒక్క సీటులో గెలవగా, 2019లో 4 స్థానాల్లో గెలిపించారు ఇప్పుడు మరిన్ని సీట్లు వస్తాయని డైరీలో రాసిపెట్టుకోవాలన్నారు. కాగజ్ నగర్ లో బీజేపీ నిర్వహించిన బహిరంగ సభకు హాజరైన అమిత్ షా ప్రసంగించారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ ఓవైసీకి భయపడుతాయి ఎంఐఎంకు భయపడే బీఆర్ఎస్, కాంగ్రెస్ తెలంగాణను అభివృద్ధి చేయలేదని, రాష్ట్ర అభివృద్ధి కేవలం బీజేపీ వల్లే సాధ్యమని సంచలన వ్యాఖ్యలు చేశారు. లోక్‌సభ ఎన్నికల్లో తెలంగాణలో రెండు పార్టీల మధ్యే పోటీ కొనసాగుతోందన్నారు. రెండు విడుతల పోలింగ్ లో ప్రధాని మోదీ ఇప్పటికే సెంచరీ కొట్టారని, మూడో విడుత పోలింగ్ లో దాదాపు 200 సీట్లకు రీచ్ అవుతాం అన్నారు. తెలంగాణలో పోలింగ్ వచ్చే సరికి 250 కి పైగా స్థానాలను దాటేస్తామని అమిత్ షా పేర్కొన్నారు. అమిత్ షా మాట్లాడుతూ




'తెలంగాణలో రెండు పార్టీల మధ్యే పోటీ అని, ఈ ఎన్నికల్లో ఒక వైపు మోదీ ఉంటే మరోవైపు రాహుల్ గాంధీ ఉన్నాడు. 12 లక్షల కోట్ల అవినీతి చేసిన పార్టీ కాంగ్రెస్. పదేళ్ల ప్రధానిగా చేసినా నరేంద్ర మోదీపై అవినీతి మచ్చ కూడా లేదు. ఒకవైపు సిల్వర్ స్పూన్ తో పుట్టిన రాహుల్, మరోవైపు నిరుపేద కుటుంబంలో పుట్టిన వ్యక్తి ఎన్నికల

6లో

## మందు బాబులూ...
# గోవా మద్యంతో జాగ్రత్త

- అనంతపురం అర్బన్ లో చంద్రబాబు
- దోపిడీ ప్రభుత్వానికి మే 13తో ముగింపు పలకాలన్న చంద్రబాబు
- మోదీ 400 సీట్లతో మళ్లీ ప్రధాని కాబోతున్నారని వెల్లడి
- ఏపీలో 25కి 25 ఎంపీ స్థానాలు, 160 అసెంబ్లీ స్థానాలు గెలవబోతున్నామని ధీమా



**అనంతపురం (ప్రశ్న న్యూస్)** టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు అనంతపురం అర్బన్ లో నిర్వహించిన ప్రజాగళం సభకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ, ఐదేళ్లుగా వైసీపీ ప్రభుత్వం సాగిస్తున్న దోపిడీకి మే 13న జరిగే పోలింగ్ తో ముగింపు పలకాలని పిలుపునిచ్చారు. రాతియుగం నుంచి స్వర్ణయుగం వైపు పయనించాలని, కూటమికి ఏ మాత్రం ఢోకా లేదని స్పష్టం చేశారు. కేంద్రంలో మోదీ 400 సీట్లతో మళ్లీ ప్రధాని కాబోతున్నారని, ఏపీలో 25కి 25 ఎంపీ సీట్లు కూటమి గెలుస్తుందని అన్నారు. 160 సీట్లతో అసెంబ్లీకి వెళుతున్నాం అని ధీమా వ్యక్తం చేశారు. కూటమి స్పీడు పెరిగిందని, వైసీపీ డీలాపడిపోయిందని చంద్రబాబు పేర్కొన్నారు. "నువ్వేం చేశావో చెప్పుకోగలవా సైకో జగన్? ఏం చేస్తావో చెప్పగలవా? ఏం చేశాడో చెప్పడు, ఏం చేస్తాడో చెప్పడు. చేసేదీ లేదు, సచ్చేదీ లేదు ఈయన పని అయిపోయింది. అందుకే రేపు ఎన్నికల్లో ఐదు వేలు ఇస్తాడు, పది వేలు ఇస్తాడు అవన్నీ అవినీతి పాపిష్టి డబ్బులే. ప్రలోభాలకు లోనవకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.మందుబాబులకు కోపం రావడంలేదా రూ.60 క్వార్టర్ ను

6లో

## ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో
# ఉచిత వైద్య శిబిరం



**శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్)** గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గుల్ మొహర్ పార్కు కాలనీలో జెన్ హాస్పిటల్ స్మిత దంత వైద్యశాల సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఉదయం 8.00 గంటల నుండి మధ్యాహ్నం 12.00 గంటల వరకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో ఎత్తు, బరువు, రక్తపోటు, షుగర్, దంత,ఎముకలకు మొదలగు పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులు అందించారు. ఈ శిబిరంలో డాక్టర్ అనంద్ కుమార్ ఆర్థోపెడిక్, డాక్టర్ శ్రీధర్ రెడ్డి, డాక్టర్ స్మిత రెడ్డి, దంత వైద్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ మనం ఉదయం సాయంత్రం రెండు పూటలా బ్రష్ చేసుకోవాలి,అలాగే మనం ఏదైనా తిన్న వెంటనే నోటిని నీటితో పుక్కిలించాలి, ఏదైనా దంత సమస్య ఉన్న యెడల దంత వైద్యుని సంప్రదించి దంతాలు సంరక్షించుకోవాలి, మనం తీసుకునే ఆహారం పూర్తిగా నమిలలేక మింగటంచేత ఉదరకోశ వ్యాధులతో పాటు క్రమేణ కాలేయం, కిడ్నీ, గుండె జబ్బులు రావడానికి అవకాశం ఉందని తెలిపారు. అనంతరం డాక్టర్ ఆనంద్ కుమార్ మాట్లాడుతూ మారిన జీవనశైలిలో పర్యావరణంలో వస్తున్న అనేక మార్పుల వలన మానవులు అనేక వ్యాధులకు గురవుతున్నారు. ఆరోగ్యమే మహాభాగ్యం కావున కొన్ని జాగ్రత్తలు తీసుకున్న యెడల, మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉంటుందని తెలిపారు. ప్రతి ఒక్కరు నిత్య వ్యాయామం, మెడిటేషన్, యోగ, ధ్యానము, నడక, మొదలైనవి కనీసం 40 నిమిషాలు చేయాలి,సాధ్యమైనంత వరకు తాజా ఆకుకూరలు, సీజనల్ ఫ్రూట్స్,పాల ఉత్పత్తులు, చేపలు, గ్రుడ్లు, తృణధాన్యాలు, డ్రై ఫ్రూట్స్ వంటి పౌష్టికాహారం తీసుకొని, ఆరోగ్యం కాపాడుకోవాలని తెలిపారు. సాధ్యమైనంత మేరకు ఆల్కహాల్, గుట్కా, పొగాకు, పొగాకు సంబంధిత ఉత్పత్తులు, ఇతర మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండి ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలని తెలిపారు. అనారోగ్యంగా ఉంటే, అశ్రద్ధ చేయకుండా, వెంటనే వైద్యులను సంప్రదించి,వారి సూచనలు, సలహాలు పాటించి,ఆరోగ్యాన్ని సంరక్షించుకోవాలని సూచించారు. మనం తీసుకొనే ఆహారంలో సమయ పాలన పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు షేక్ ఖాసిం గారు,ఆనంద్ కుమార్, మోహన్ రావు,ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు జనార్ధన్, రామస్వామి,పాపం శ్రీను,ధర్మ సాగర్, శ్రీధర్ బాబు,వలక్ష్మి కృష్ణా రావు,శివ తదతరులు పాల్గొన్నారు.

## బిఆర్ ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించిన
### మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్



**మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్)** నర్సాపూర్ క్యాంప్ కార్యాలయంలో రాంచంద్రపూర్, చిన్న చింతకుంట, సీతారాంపూర్, రైయిలపూర్ గ్రామాల నుంచి పెద్ద ఎత్తున బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఆ పార్టీకి రాజీనామా చేసి మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ ఎంపీపీ జ్యోతి సురేష్ నాయక్ మాజీ జడ్పీటీసీ శ్రీనివాస్ గుప్తా నర్సాపూర్ మండలం అధ్యక్షులు మల్లేష్ నర్సాపూర్ మండల మహిళ అధ్యక్షురాలు వినోద,నర్సాపూర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఉదయ్ కుమార్ నర్సాపూర్ మాజీ ఎంపీపీ శ్రీనివాస్ గౌడ్ రుస్తుంపెట్ ఎంపీటీసీ అశోక్ యుత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారులకు బహుమతుల ప్రధానం

- గూడూరులో క్రికెట్ టోర్నమెంట్
- ఆరు జట్లతో నిర్వహణ
- విజేతలకు బహుమతి ప్రధానం చేసిన ఎంపీపీ పిన్నింటి మధుసూదన్ రెడ్డి



**కొత్తూరు (ప్రశ్న న్యూస్)** మండల పరిధిలోని గూడూరులో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించిన నిర్వాహకులు తెలిపారు. ఆరు జట్లతో మూడు రోజులుగా నిర్వహిస్తున్న గవర్నమెంట్ ఫైనల్ మ్యాచ్ ఆదివారం జరిగిందని, విజేతలు గూడూరు జట్టు, రన్నర్ జట్టు మక్తగూడ జట్టు అని తెలిపారు. విజేతలకు ఎంపీపీ పిన్నింటి మధుసూదన్ రెడ్డి బహుమతులను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... క్రీడాకారులు క్రీడల పట్ల మక్కువ పెంచుకోవాలని, క్రీడల్లో ఎన్నో మైలురాళ్ళు దాటుకుంటూ వెళ్లాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.

ఆరు జట్లను సమన్వయ పరుస్తూ టోర్నమెంట్ నిర్వహించిన నిర్వాహకులను ప్రత్యేకంగా అభినందించారు. గెలిచిన జట్టుకు పదివేల రూపాయల నగదు బహుమతితోపాటు ట్రోఫీని అందించారు. రన్నర్ టింకు 5వేల రూపాయలతో పాటు అందించారు. ఈ కార్యక్రమంలోతాజా మాజీ సర్పంచులు బ్యాగరీ సత్తయ్య, అంబటి ప్రభాకర్, కాట్న రాజు, రవి నాయక్, ఉపసర్పంచ్లు దయానంద్ గుప్తా, దశరత్ నాయక్, నరసింహారెడ్డి, మాజీ ఎంపీటీసీ మోడీ దర్శన్, జయేందర్ రెడ్డి, సిద్దు గౌడ్, శంకర్ నాయక్, రవి నాయక్, దయానంద్ రెడ్డి, పద్మారావు, ఆంజనేయులు ముదిరాజ్, శ్రీరాములు రాములు గౌడ్, బోకుల రాజు, మరియు క్రీడాకారులు పాల్గొన్నారు

## మహబూబాబాద్ పార్లమెంట్ ఎన్నికల్లో
# కాంగ్రెస్ జెండా ఎగరాలి





**వాజేడు (ప్రశ్న న్యూస్ )** వాజేడు మండలంలోని అరుణాచలపురం. బోర్ గణపురం గణపురం కాలనీ గ్రామాలలో కాంగ్రెస్ సీనియర్ నాయకులైన దంతులూరి విశ్వనాథ్ ప్రసాద్ బాబు ఆధ్వర్యంలో ముమ్మరంగా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా వాజేడు కాంగ్రెస్ సీనియర్ నాయకులైన దంతులూరి విశ్వనాథ్ ప్రసాద్ బాబు గ్రామాలలో ప్రజలతో మాట్లాడుతూ. బిఆర్ఎస్ బీజేపీ కి ఓటు వేస్తే తుంగలో తొక్కినట్టే. దేశం అభివృద్ధి చెందాలంటే రాహుల్ గాంధీ ప్రధాని కావాలి అసెంబ్లీ ఎన్నికల్లో మీ గ్రామాల నుండి అత్యధిక మెజారిటీ అందించారు, పార్లమెంట్ ఎన్నికల్లో మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి పోరికా బలరాం నాయక్ కు మంచి మెజారిటీ అందించాలి అని కోరడం జరిగింది అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇళ్ళు అందిస్తాం అర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్ అందిస్తాం హస్తం పార్టీకి ఓటు వేసి మన అభ్యర్థి బలరాం నాయక్ ని గెలిపించండి మీ అందరి సహకారంతో వాజేడు మండలంలోని ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేసుకుందాం, గడప గడప తిరగండి ఓటు అభ్యర్ధించండి కాంగ్రెస్ పార్టీని అఖండ మెజారిటీ తో గెలిపించండిమహిళలాలకు ఉచిత బస్సు ప్రయాణం అందించాం, ఉచిత గ్యాస్ అందించాం, ఉచిత కరెంటు అందించాం ఇంకా చేసుకోవలిసిన పనులు చాలా ఉన్నాయి మీ అందరిని కాపాడుకునే బాధ్యత మాది, ఇక నుండి ఎన్నిక ఏదైనా కాంగ్రెస్ పార్టీదే గెలుపు అని ధీమా వ్యక్తం చెయ్యండి. ఈ కార్యక్రమంలో దంతులూరు విశ్వనాథ ప్రసాద్. వాసు బాబు. తల్లడి ఆదినారాయణ.

మల్లె దుర్గ. ఎస్ కే ఖాజావలి. ఎస్కే షబ్బీర్ భాష. అట్టం రామ్మూర్తి .రాణి మేకల రాంబాబు. చెన్నం రామ్మూర్తి. చిక్కుడు వెంకటేశ్వర్లు మడకం భీమయ్య చిక్కుడు రాంబాబు దబ్బకట్ల సత్యమ్మ దబ్బకట్ల గోపాల్ చిక్కుడు ముత్తయ్య గ్రామస్తులు మహిళలు యూత్ అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

## బలరాం నాయక్‌ని
## భారీ మెజార్టీతో గెలిపించండి



**వాజేడు (ప్రశ్న న్యూస్ )** మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ విజయాన్ని కోరుతూ వాజేడు కాంగ్రెస్ మండల అధ్యక్షులు బొల్లె దేనార్జన్ ఆధ్వర్యంలో వాజేడు మండలం లోని. ఏడుచర్లపల్లి ముత్తారం కాలనీ. కొత్తూరు లో ముమ్మరంగా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వాజేడు కాంగ్రెస్ మండల అధ్యక్షులు బొల్లె దేనర్జన్ ప్రజలతో మాట్లాడుతూమోడీ ప్రభుత్వం దేశ సంపదనంతా ఆదాని అంబానీలకు దోచిపెడుతునదని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజాసంక్షేమ ధ్యేయంగా ముందుకు పోతుందని అన్నారు. ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేస్తున్నామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన హామీలన్నింటిని అమలు చేస్తూ ముందుకు పోతుందని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి, బీఆర్ఎస్ లకు ఒక్క సీటు కూడా రాదని తెలిపారు.. మన బలరాం నాయక్ కి మల్లీ ఈసారి కూడా అవకాశం ఇచ్చి భారీ ఓట్ల మెజార్టీతో గెలిపించాలని కోరడం జరిగినది ఈ కార్యక్రమంలో వాజేడు కాంగ్రెస్ మండల అధ్యక్షులు బొల్లె దేనర్జన్. పూణెం రాంబాబు. దాసరి మురారి. మాజీ సర్పంచ్ రామదాసు. కావిరి చంద్రావు. రాఘవులు. కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

## ఉల్లి ఎగుమతులపై నిషేధం ఎత్తివేత..!
## దేశంలో ధరలపై కేంద్రం ఏమన్నదంటే..?

ఉల్లి ఎగుమతులపై నిషేధాన్ని ఎత్తివేస్తున్నట్లు కేంద్రం ప్రకటించింది. దేశంలో ఎన్నికల ప్రవర్తనా నియమావళికి సంబంధించిన మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలులో ఉన్నది. నిషేధం ఎత్తివేసే ముందు ఎన్నికల సంఘం అనుమతి తీసుకున్నట్లుగా అధికారులు తెలిపారు. ఈ క్రమంలో డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ ఫారిన్ ట్రేడ్ నోటిఫికేషన్ జారీ చేసింది. ఉల్లి కనీస ఎగుమతి ధర టన్నుకు 550 డాలర్లుగా నిర్ణయించింది.

ఈ నోటిఫికేషన్ మే 4వ తేదీ నుంచి అమలులోకి వచ్చింది. మహారాష్ట్రలో జరుగనున్న లోక్‌సభ ఎన్నిక పోలింగ్‌కు ముందు కేంద్రం ఈ నిర్ణయం తీసుకున్నది. నిషేధం ఎత్తివేతతో దేశంలో ధరలు పెరిగే అవకాశం ఉందనే ఊహాగానాల నేపథ్యంలో కేంద్రం స్పందించింది. దేశంలో ఉల్లి లభ్యత ఉందని, ధరల పరిస్థితిని సంబంధిత శాఖ పర్యవేక్షిస్తుందని తెలిపింది. గతంలో ఉత్పత్తి తగ్గుతుందన్న ఆందోళన నేపథ్యంలో రిటైల్ ధరలను నియంత్రించేందుకు గతేడాది డిసెంబర్ 8న కేంద్రం ఉల్లి ఎగుమతులపై ఆంక్షలు విధించింది. గత నాలుగైదు ఏళ్లు దేశంలో ఏటా 17లక్షల నుంచి 25లక్షల టన్నుల వరకు ఉల్లిపాయలు ఎగుమతి అవుతున్నాయి. వినియోగదారుల వ్యవహారాలశాఖ నిధి ఖరే మాట్లాడుతూ నిషేధం ఎత్తివేతతో రిటైల్ మార్కెట్‌లు ధరలు పెరగవని, స్థిరంగానే ఉంటాయని చెప్పారు. ఏదైనా పెరుగుదల ఉంటే.. చాలా తక్కువగానే ఉంటుందని.. వినియోగదారులు. రైతుల ప్రయోజనాలను పరిరక్షించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.

## హత్యకు గురైన వ్యక్తి
## ముఖాన్ని పీక్కొని తిన్న హంతకుడు

వాషింగ్టన్: ఇద్దరి మధ్య జరిగిన కోట్లాటలో ఒక వ్యక్తి మరణించాడు. అయితే హత్యకు గురైన వ్యక్తి ముఖాన్ని హంతకుడు పీక్కొని తిన్నాడు. ఈ సంఘటన స్థానికంగా కలకలం రేపింది. అమెరికాలోని లాస్ వెగాస్‌లో ఈ దారుణం జరిగింది. (%ఝఱఅ మ్ఘం ఎబతీసవతీ జఱఝ-ఱఎ%'%ం ఝఎవ%) ఏప్రిల్ 28న తెల్లవారుజామున 4.44 గంటల సమయంలో స్ట్రిప్ ప్రాంతంలోని బస్ స్టాప్ వద్ద ఇద్దరు వ్యక్తులు కొట్టుకున్నారు. తీవ్రంగా గాయపడిన ఒక వ్యక్తి అక్కడికక్కడే మరణించాడు.

అయితే హత్య చేసిన వ్యక్తి అనంతరం మృతుడి ముఖాన్ని పీక్కొని తిన్నాడు. చనిపోయిన వ్యక్తి చెవులు, కనుగుడ్లను పళ్లతో కొరికి తిన్నాడు. కాగా, దీనిని గమనించిన స్థానికులు షాక్ అయ్యారు. పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వారు అక్కడకు చేరుకున్నారు. నిందితుడ్ని 31 ఏళ్ల కోలిన్ చెక్‌గా గుర్తించి అరెస్ట్ చేశారు. పోలీసులు అతడ్ని ప్రశ్నించగా ఐదు రోజులుగా సరిగా నిద్రపోలేదని తెలిపాడు. అలాగే ఆ వ్యక్తిపై దాడికి ముందు తన తలలో శబ్దాలు వినిపించాయని, తాను మరో ఆకారంలా మారిపోయానని అన్నాడు. దీంతో హతుడి చెవులు, కనుగుడ్లను పళ్లతో కొరికి తిన్నట్లు చెప్పాడు. మరోవైపు పోలీసులు నిందితుడ్ని కోర్టులో ప్రవేశపెట్టగా అక్కడ మౌనంగా ఉన్నాడు. అతడికి బెయిల్ మంజూరు కాకపోవడంతో రిమాండ్ నిమిత్తం డిటెన్షన్ సెంటర్‌లో ఉంచారు. కాగా, లాస్ వెగాస్‌లో జరిగిన ఈ సంఘటన స్థానికంగా కలకలం రేపింది.

## బాలుడ్ని వేధించిన క్లాస్‌మేట్స్..
### మలద్వారంలో కర్ర చొప్పించడంతో దెబ్బతిన్న పేగులు

న్యూఢిల్లీ: ఒక బాలుడ్ని తోటి విద్యార్థులు దారుణంగా వేధించారు. దుస్తులు విప్పించి అతడ్ని కొట్టడంతోపాటు మలద్వారంలో కర్రను చొప్పించారు. దీంతో ఆ బాలుడి పేగులు దెబ్బతిన్నాయి. దేశ రాజధాని ఢిల్లీలో ఈ సంఘటన జరిగింది. (%దీశీఎ-ూాంయిఖబశ్రీవస దీఎ జశ్రీఖంంఎభ్వం%) మార్చి 18న ఒక స్కూల్‌లో 8వ తరగతి చదువుతున్న 14 ఏళ్ల బాలుడి పట్ల క్లాస్‌మేట్స్ దారుణంగా ప్రవర్తించారు. క్లాస్ రూమ్ నుంచి అతడ్ని బయటకు తీసుకెళ్లారు. దుస్తులు విప్పించి కర్రతో కొట్టారు. ఆపై కర్రను అతడి మలద్వారంలోకి చొప్పించారు. ఈ విషయాన్ని ఎవరికైనా చెబితే పరిస్థితి దారుణంగా ఉంటుందని హెచ్చరించాడు. కాగా, ఈ సంఘటన వల్ల ఆ బాలుడి పేగులు దెబ్బతిన్నాయి. తీవ్ర కడుపు నొప్పితో బాధపడటంతో అతడి పేరెంట్స్ ఆసుపత్రికి తీసుకెళ్లారు. పరీక్షించిన డాక్టర్లు బాలుడి పేగులు దెబ్బతిన్నాయని, సర్జరీ చేయాల్సి ఉంటుందని చెప్పారు. దీంతో ఏం జరిగిందని తల్లి అడగ్గా జరిగిన దారుణం గురించి అతడు చెప్పాడు. సర్జరీ చేయడంతో నెల రోజులు ఆసుపత్రిలో ఉన్న ఆ బాలుడు ఇటీవల ఇంటికి చేరుకున్నాడు. మరోవైపు తన కుమారుడికి జరిగిన వేధింపుల పట్ల అతడి తల్లి ఆవేదన వ్యక్తం చేసింది. ఈ దారుణంపై సీబీఐతో దర్యాప్తు జరిపించాలని ఆమె డిమాండ్ చేసింది. అలాగే స్కూల్ యాజమాన్యం, అధికారులు కూడా తగిన చర్యలు చేపట్టాలని కోరింది. భయానక సంఘటన వల్ల తన కుమారుడు నిద్రలో లేచి ఉలిక్కి పడుతున్నాడని వాపోయింది. అలాగే మూడు నెలల తర్వాత మరో సర్జరీ చేయాల్సి ఉందని డాక్టర్లు చెప్పినట్లు ఆమె పేర్కొంది.

## కోవిడ్ వ్యాక్సిన్ కంపెనీ నుంచి
## కోట్లు దండుకున్న బీజేపీ

**: అఖిలేష్ యాదవ్**

కోవిడ్ వ్యాక్సిన్ తయారీ కంపెనీ నుంచి బీజేపీ కోట్లాది రూపాయలు దండుకుని ప్రజల ప్రాణాలను ప్రమాదంలో పడవేసిందని ఎస్పీ చీఫ్, ఆ పార్టీ కన్నౌజ్ లోక్‌సభ నియోజకవర్గ అభ్యర్థి అఖిలేష్ యాదవ్ ఆరోపించారు. యూపీలోని ఇటావాలో ఆదివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మందులు, ఇతర ఉత్పత్తులను ఎందుకు విక్రయాలకు వారు అనుమతించారని అఖిలేష్ యాదవ్ నిలదీశారు. కొవిడ్ సమయంలో వ్యాపారుల దందాకు వెసులుబాటు కల్పించిన కాషాయ పార్టీ పట్ల ప్రజల్లో పలు ప్రశ్నలు వ్యక్తమవుతున్నాయని చెప్పారు. లోక్‌సభ ఎన్నికల్లో కాషాయ పార్టీని మట్టుకరిపించి కేంద్రంలో విపక్ష ఇండియా కూటమి అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఇక లోక్‌సభ ఎన్నికల్లో సమాజ్‌వాదీ పార్టీకి (ఎస్పీ) ప్రజల నుంచి మెరుగైన ఆదరణ లభిస్తోందని ఆ పార్టీ ఎంపీ, మొయిన్‌పురి అభ్యర్థి డింపుల్ యాదవ్ పేర్కొన్నారు. నియోజకవర్గంలో విస్తృతంగా ప్రచారం చేస్తున్నానని, ప్రజల నుంచి పెద్ద ఎత్తున మద్దతు లభిస్తోందని చెప్పారు. మూడో దశలో ఎస్పీ మెరుగైన ఫలితాలు సాధిస్తుందని ఆమె విశ్వాసం వ్యక్తం చేశారు. ఈసారి మొయిన్‌పురి నుంచి భారీ ఆధిక్యంతో విజయం సాధిస్తానని డింపుల్ యాదవ్ పేర్కొన్నారు. ఎస్పీ సిద్ధాంతాల ఆధారంగా పనిచేసే పార్టీ అని చెప్పారు. ఎస్పీ, కాంగ్రెస్ కూటమికి ప్రజలంతా మద్దతు తెలుపుతున్నారని వివరించారు. లోక్‌సభ ఎన్నికల్లో విపక్ష ఇండియా కూటమి విజయం సాధించి ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## మొయిన్‌పురిలో
## భారీ ఆధిక్యంతో విజయం సాధిస్తా

**: డింపుల్ యాదవ్**

లోక్‌సభ ఎన్నికల్లో సమాజ్‌వాదీ పార్టీకి (ఎస్పీ) ప్రజల నుంచి మెరుగైన ఆదరణ లభిస్తోందని ఆ పార్టీ ఎంపీ, మొయిన్‌పురి అభ్యర్థి డింపుల్ యాదవ్ పేర్కొన్నారు. నియోజకవర్గంలో విస్తృతంగా ప్రచారం చేస్తున్నానని, ప్రజల నుంచి పెద్ద ఎత్తున మద్దతు లభిస్తోందని చెప్పారు. మూడో దశలో ఎస్పీ మెరుగైన ఫలితాలు సాధిస్తుందని ఆమె విశ్వాసం వ్యక్తం చేశారు. ఈసారి మొయిన్‌పురి నుంచి భారీ ఆధిక్యంతో విజయం సాధిస్తానని డింపుల్ యాదవ్ పేర్కొన్నారు. ఎస్పీ సిద్ధాంతాల ఆధారంగా పనిచేసే పార్టీ అని చెప్పారు. ఎస్పీ, కాంగ్రెస్ కూటమికి ప్రజలంతా మద్దతు తెలుపుతున్నారని వివరించారు. లోక్‌సభ ఎన్నికల్లో విపక్ష ఇండియా కూటమి విజయం సాధించి ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## టీఎస్ ఆర్టీసీ లహరి బస్సులో బ్యాగులు చోరీ..
### ఆందోళనలో ప్రయాణికులు




హైదరాబాద్ : టీఎస్ ఆర్టీసీ లహరి బస్సులో ప్రయాణికుల బ్యాగులు చోరీకి గురవడం కలకలం రేపింది. వివరాల్లోకి వెళ్తే..టీఎస్ ఆర్టీసీ లహరి బస్సులో ప్రయాణికులు షిరిడి నుంచి హైదరాబాద్‌కు చేరుకున్నారు. మియాపూర్‌లో బస్సు దిగి చూసే సరికి బ్యాగులు మాయమయ్యాయి. బ్యాగుల్లో సెల్ ఫోన్లు, నగదు ఉండటంతో ప్రయాణికులు ఆందోళనకు గురయ్యారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# పూలను వండుదాం..







క్యాలీ ఫ్లవర్ పువ్వులు వెన్నముద్దల్లా ఉంటాయి. సరిగ్గా వండితే గొంతులోకి రుచిగా జారుతాయి. తెలుగువారి వంట గదుల్లోకి లేటుగా వచ్చినా లేటెస్ట్ రెసిపీతో ఎప్పటికప్పుడు తన రుచిని చాటుకుంటూనే ఉంది ఈ పువ్వు. ఫైబర్ ఎక్కువగా ఉండే క్యాలీ ఫ్లవర్ ఆరోగ్య ప్రియుల పట్టికలో మొదటి వరుసలో ఉండాలి. ఈ ఫ్లవర్ ఫ్లేవర్స్‌ని ఎంజాయ్ చేయండి.

**పాప్‌కార్న్ క్యాలీఫ్లవర్ :** కావలసినవి: పంచదార– 4 టీ స్పూన్లుబీ ఉప్పు – టీ స్పూనుబీ కారం – టీ స్పూనుబీ పసుపు – టీ స్పూనుబీ ఉల్లి పొడి – అర టీ స్పూనుబీ వెల్లుల్లి పొడి – అర టీ స్పూనుబీ క్యాలీఫ్లవర్ – చిన్న పువ్వుబీ కుకింగ్ స్ప్రే – తగినంతబీ (ఇందులో పదార్థాలు సూపర్ మార్కెట్లలో కాని బేకరీలలో కాని దొరుకుతాయి).

**తయారీ:**ముందుగా అవెన్‌ను 400 డిగ్రీల ఫారెన్‌హీట్ దగ్గర వేడి చేసుకోవాలి బేకింగ్ షీట్ మీద అల్యూమినియం ఫాయిల్ వేయాలి ఒక పాత్రలో పంచదార, ఉప్పు, కారం, పసుపు, ఉల్లి పొడి, వెల్లుల్లి పొడి వేసి బాగా కలపాలి క్యాలీఫ్లవర్‌ను చిన్న చిన్న ముక్కలుగా తరిగి వేడి నీళ్లలో శుభ్రంగా కడిగి తడిపోయే వరకు నీడలో ఆరబెట్టాలి బేకింగ్ షీట్ మీద క్యాలీ ఫ్లవర్



తరుగు పల్చగా పరవాలి కుకింగ్ స్ప్రేను అన్నిటి మీద తేలికగా స్ప్రే చేయాలి కలిపి ఉంచుకున్న మసాలాను వీటి మీద చల్లాలి సుమారు 30 నిమిషాలు అవెన్‌లో ఉంచి తీసి వేడివేడిగా అందించాలి.

**ఆలూ గోబీ :** కావలసినవి: నూనె – టేబుల్ స్పూనుబీ జీలకర్ర – టీ స్పూనుబీ వెల్లుల్లి రేకలు – 4బీ అల్లం తురుము – టీ స్పూనుబీ బంగాళ దుంపలు –2 (ఉడికించి తొక్క తీసి, పెద్ద పెద్దబీ ముక్కలుగా కట్ చేయాలి)బీ పసుపు – అర టీ స్పూనుబీ మిరప కారం – అర టీ స్పూనుబీ జీలకర్ర పొడి – టీ స్పూనుబీ కరివేపాకు – 2 రెమ్మలుబీ ఉప్పు – తగినంతబీ క్యాలీఫ్లవర్ – చిన్నది (1)బీ కొత్తిమీర తరుగు – టీ స్పూను.

**తయారీ:** బాణలిలో నూనె వేడయ్యాక జీలకర్ర, వెల్లుల్లి రెబ్బలు, అల్లం తురుము వేసి వేయించాలి బంగాళ దుంప ముక్కలు వేసి బాగా కలపాలి పసుపు, కారం, జీలకర్ర, గరం మసాలా, ఉప్పు, కరివేపాకు, ఆరేడు నిమిషాలు మధ్యమధ్యలో కలుపుతుండాలి

క్యాలీ ఫ్లవర్, కొత్తిమీర తరుగు జత చేసి బాగా కలపాలి మూత పెట్టి పది నిమిషాలు ఉడికించి దింపేయాలి.

**క్యాలీఫ్లవర్ ఆవకాయ** కావలసినవి: క్యాలీఫ్లవర్ తరుగు – మూడు కప్పులుబీ ఆవాలు – ఒకటిన్నర టీ స్పూన్లుబీ మెంతులు – అర టేబుల్ స్పూనుబీ నిమ్మరసం – 2 టేబుల్ స్పూన్లుబీ కారం – 100 గ్రా.బీ నువ్వుపప్పు నూనె – పావు కేజీబీ పసుపు – పావు టీ స్పూనుబీ ఉప్పు – తగినంతబీ వెల్లుల్లి రెబ్బలు – 10.

**తయారీ:**ముందుగా క్యాలీఫ్లవర్‌ను శుభ్రంగా కడగాలి ఉప్పు జత చేసిన నీళ్లు గోరు వెచ్చని నీళ్లలో క్యాలీఫ్లవర్ తరుగును సుమారు పది నిమిషాలు ఉంచాక, నీళ్లను వడకట్టాలి తడి



పూర్తిగా పోయేవరకు క్యాలీఫ్లవర్‌ను నీడలో ఆరబెట్టాలి బాణలిలో నూనె పోసి కాగాక, క్యాలీఫ్లవర్ తరుగు వేసి సన్న మంట మీద సుమారు ఐదు నిమిషాలు వేయించి, నూనె తీసి పక్కన ఉంచాలి (నూనెలోనే ఉంచితే ముక్కలు మెత్తబడిపోతాయి)



బాణలిలో నూనె లేకుండా మెంతులు వేయించి, చల్లారాక పొడి చేసి పక్కన ఉంచుకోవాలి ఆవాలను ఎండబెట్టి, మిక్సీలో వేసి మెత్తగా పొడి చేయాలి పెద్ద పాత్రలో క్యాలీఫ్లవర్ ముక్కలు, పక్కన ఉంచిన నూనె వేసి కలపాలి ఆవ పొడి, మెంతి పొడి, కారం, ఉప్పు, పసుపు, మెత్తగా చేసిన వెల్లుల్లి వేసి బాగా కలపాలి నిమ్మరసం వేసి మరోమారు కలపాలి తడి లేని జాడీలో నిల్వ చేసుకోవాలి (ఫ్రిజ్‌లోఉంచితే నెల రోజుల వరకు నిల్వ ఉంటుంది విడిగా ఉంచితే 15 రోజులు మాత్రమే నిల్వ ఉంటుంది) వేడివేడి అన్నంలో, కమ్మటి నెయ్యితో క్యాలీఫ్లవర్ ఆవకాయ అందిస్తే రుచిగా ఉంటుంది.

**ఉల్లిపాయ క్యాలీఫ్లవర్ సూప్** కావలసినవి: రౌండ్ బ్రెడ్ – 1 స్లైసుబీ వెన్న – 2 టేబుల్ స్పూన్లు (కరిగించాలి) సూప్ కోసంబీ ఉల్లి తరుగు – కప్పుబీ క్యాలీఫ్లవర్ తరుగు – కప్పుబీ వెల్లుల్లి రెబ్బలు –2 (సన్నగా తరగాలి)బీ బటర్ లేదా ఆలివ్ ఆయిల్ – 2 టేబుల్ స్పూన్లుబీ మైదా పిండి – టేబుల్ స్పూనుబీ ఉడికించిన కూరగాయల నీళ్లు (వెజిటబుల్ స్టాక్) – 2 కప్పులుబీ పాలు– కప్పు (చిక్కటివి)బీ కుంకుమ పువ్వు – చిటికెడుబీ ఉప్పు – తగినంతబీ మిరియాల పొడి – 2 టీ స్పూన్లు.

**బ్రెడ్ బౌల్ తయారీ:** బ్రెడ్ పై భాగంలో గుండ్రంగా కట్ చేసి బౌల్ మాదిరి చేసుకోవాలి కరిగించిన బటర్‌ను బ్రెడ్ లోపలి భాగమంతా



పూతలా పూయాలి అవెన్‌ను 350 డిగ్రీల దగ్గర ప్రీహీట్ చేసి, బ్రెడ్ బౌల్స్‌ను సుమారు 20 నిమిషాలు బేక్ చేయాలి.

సూప్ తయారీ: పాన్‌లో బటర్ లేదా ఆలివ్ ఆయిల్‌ను వేడి చేసి వెల్లుల్లి రెబ్బలు వేసి కొద్ది సేపు వేయించాలిఉల్లి తరుగు, క్యాలీఫ్లవర్ తరుగు జత చేసి బంగారు రంగులోకి వచ్చేవరకు వేయించాలి మైదా పిండి వేసి బాగా కలపాలి వెజిటబుల్ స్టాక్ జత చేసి బాగా కలపాలి పాలలో కలిపిన కుంకుమ పువ్వు, ఉప్పు, మిరియాల పొడి వేసి బాగా కలిపి, మరిగాక సన్నని మంట మీద సుమారు పది నిమిషాలు ఉంచితే సూప్ బాగా చిక్కబడుతుంది సూప్‌ను బ్రెడ్ బౌల్స్‌లో వేసి వేడివేడిగా అందించాలి. (బ్రెడ్ బౌల్స్ అవసరం లేదనుకుంటే, మామూలు పాత్రలో సూప్ సర్వ్ చేసుకోవచ్చు).

**క్యాలీఫ్లవర్ పరాటా** కావలసినవి: క్యాలీఫ్లవర్ – చిన్నది (1)బీ పచ్చి మిర్చి ముద్ద – టీ స్పూనుబీ ధనియాల పొడి – టీ స్పూనుబీ ఉప్పు –తగినంతబీ నూనె –తగినంతబీ గోధుమపిండి – 3 కప్పులు.

**తయారీ:**ముందుగా క్యాలీఫ్లవర్‌ను చిన్నచిన్న ముక్కలుగా కట్‌చేసి, గోరువెచ్చని నీటిలో పది నిమిషాలు ఉంచి తీసేయాలి తగినన్ని నీళ్లు, ఉప్పు జత చేసి మెత్తగా ఉడికించాలి

పెద్ద పాత్రలో గోధుమ పిండి, ఉడికించిన క్యాలీఫ్లవర్, పచ్చి మిర్చి ముద్ద, ధనియాల పొడి, ఉప్పు వేసి చపాతీలా కలపాలి (అవసరమనుకుంటేనే నీళ్లు జత చేయాలి) పెద్ద నిమ్మకాయ పరిమాణంలో ఉండలు చేసి పక్కన ఉంచాలి ఒక్కో ఉండను పరాటాలా జాగ్రత్తగా ఒత్తి, పెనం మీద వేసి రెండు వైపులా నూనె వేసి కాల్చాలి కుర్మాతో కాని, పెరుగుతో కాని తింటే రుచిగా ఉంటాయి.

**క్యాలీ ఫ్లవర్ 65 :** కావలసినవి: క్యాలీఫ్లవర్ – 1 (మీడియం సైజుది)బీ కరివేపాకు – 3 రెమ్మలుబీ మైదా పిండి – 2 టేబుల్ స్పూన్లుబీ బియ్యప్పిండి – 1 టేబుల్ స్పూనుబీ కార్న్ ఫ్లోర్ – 1 టేబుల్ స్పూనుబీ మిరప కారం – 2 టీ స్పూన్లుబీ గరం మసాలా – ఒక టీ స్పూనుబీ ఉప్పు – తగినంతబీ పసుపు – పావు టీ స్పూనుబీ అల్లం వెల్లుల్లి ముద్ద – రెండు టీ స్పూన్లుబీ నూనె – వేయించటానికి తగినంత.

**తయారీ:** ఒక పాత్రలో మైదా పిండి, బియ్యప్పిండి, కార్న్ ఫ్లోర్, మిరప కారం, గరం మసాలా, ఉప్పు, అల్లం వెల్లుల్లి ముద్ద వేసి కొద్దిగా నీళ్లు జత చేసి కలపాలి క్యాలీఫ్లవర్‌ను శుభ్రం చేసి, చిన్న చిన్న ఫ్లవర్స్‌లా వచ్చేలా విడదీయాలి ఒక పాత్రలో నీళ్లు, పసుపు, కొద్దిగా ఉప్పు వేసి స్టౌ మీద ఉంచి కొద్దిగా వేడయ్యాక, విడదీసిన క్యాలీఫ్లవర్‌ను అందులో వేసి కొద్దిసేపు ఉడికించి తీసేసి, కలిపి ఉంచుకున్న పిండి మిశ్రమానికి జత చేయాలి స్టౌ మీద బాణలిలో నూనె కాగాక, కొద్దికొద్దిగా తీసుకుంటూ నూనెలో వేసి బాగా వేగాక, పేపర్ టవల్ మీదకు తీసుకోవాలి కరివేపాకుతో అలంకరించి వేడివేడిగా సర్వ్ చేయాలి అన్నం, చపాతీలలోకి మాత్రమే కాదు, స్నాక్‌లా తిన్నా కూడా రుచిగా ఉంటుంది.

**క్యాలీ ఫ్లవర్ బోండా** కావలసినవి: క్యాలీ ఫ్లవర్ – అర కేజీ (చిన్న చిన్న పువ్వులుగా విడదీసుకోవాలి)బీ సెనగ పిండి – పావు కేజీబీ బియ్యప్పిండి – 50 గ్రా.బీ పచ్చి మిర్చి – 7బీ మిరప కారం – అర టీ స్పూనుబీ ఉప్పు – తగినంతబీ నూనె – 2 టేబుల్ స్పూన్లు (పిండి కలుపుకోవటానికి)బీ జీలకర్ర – అర టీ స్పూనుబీ కొత్తిమీర తరుగు – 2 టేబుల్ స్పూన్లుబీ బేకింగ్ సోడా – పావు టీ స్పూనుబీ నీళ్లు – తగినన్నిబీ నూనె – వేయించడానికి తగినంత.



**తయారీ:** పచ్చి మిరపకాయలను శుభ్రంగా కడిగి మిక్సీలో వేసుకుని మెత్తగా చేసుకోవాలి జీలకర్ర జత చేసి మరోమారు మిక్సీ పట్టి, ఒక ప్లేటులోకి తీసుకోవాలి క్యాలీఫ్లవర్ తరుగును ఉప్పు వేసిన గోరు వెచ్చని నీళ్లలో శుభ్రంగా కడిగి, మంచినీళు జత చేసి, స్టౌ మీద ఉంచి, కొద్దిగా ఉడికించాలి ఒక పాత్రలో సెనగ పిండి, బియ్యప్పిండి, ఉప్పు వేసి బాగా కలపాలి నూనె జత చేసి మరోమారు ఉండలు లేకుండా బాగా కలపాలి తగినన్ని నీళ్లు జత చేసి బజ్జీల పిండిలా కలుపుకోవాలి మిరప కారం, పచ్చిమిర్చి ౦ జీలకర్ర మిశ్రమం జత చేసి మరోమారు కలపాలి చివరగా కొత్తిమీర జత చేసి మరోమారు కలిపి, మూత పెట్టి, అరగంటసేపు పక్కన ఉంచాలి స్టౌ మీద బాణలిలో నూనె వేసి కాగనివ్వాలి కలిపి ఉంచుకున్న పిండికి బేకింగ్ సోడా జత చేయాలి కొద్దిగా ఉడికించుకున్న క్యాలీఫ్లవర్ ముక్కలను బొండాల మాదిరిగా పిండిలో ముంచుతూ నూనెలో వేయాలి బంగారు రంగులోకి వచ్చేవరకు వేయించి, పేపర్ టవల్ మీదకు తీసుకోవాలి సాస్, కెచప్, చట్నీలతో సర్వ్ చేయాలి.(నూనెలో వేయించినవి తిన్న తరవాత మజ్జిగ తాగితే మంచిది. నూనె పదార్థాలకు మజ్జిగ విరుగుడుగా పనిచేస్తుంది)

**గోబీ మంచూరియా :** కావలసినవి: క్యాలీఫ్లవర్ – 1బీ మైదా పిండి – కప్పుబీ కార్న్ ఫ్లోర్ – కప్పుబీ పచ్చి మిర్చి – 6బీ అల్లం తురుము – టీ స్పూనుబీ వెల్లుల్లి ముద్ద – టీ స్పూనుబీ ఉప్పు – తగినంతబీ ఉల్లి తరుగు – కప్పుబీ ఉడికించిన బఠాణీ – కప్పుబీ సోయా సాస్ – టీ స్పూనుబీ అజినమోటో– అర టీ స్పూనుబీ నూనె– డీప్ ఫ్రైకి సరిపడాబీ ఉల్లికాడల తరుగు – పావు కప్పు.

**తయారీ:** ముందుగా క్యాలీఫ్లవర్‌ను శుభ్రంగా



నీళ్లతో కడిగి చిన్నచిన్న ముక్కలుగా కట్ చేసి కొద్దిగా ఉడికించాలి మిక్సీలో పచ్చిమిర్చి, అల్లం, వెల్లుల్లి వేసి మెత్తగా చేయాలి

పెద్ద పాత్రలో క్యాలీ ఫ్లవర్ తరుగు, అల్లం వెల్లుల్లి పచ్చిమిర్చి ముద్ద, ఉడికించిన బఠాణీ, ఉల్లి తరుగు, ఉప్పు వేసి బాగా కలపాలి

కార్న్‌ఫ్లోర్, మైదా పిండి వేసి పకోడీల పిండిలా కలపాలి (నీళ్లు పోయకూడదు)

బాణలిలో నూనె కాగాక క్యాలీఫ్లవర్ మిశ్రమాన్ని చిన్న చిన్న మంచూరియాలుగా వేసి దోరగా వేయించి కిచెన్ న్యాప్‌కిన్ మీదకు తీసుకోవాలి వేరొక బాణలిలో కొద్దిగా నూనె వేసి కాగాక వెల్లుల్లి రెబ్బలు, అల్లం తురుము, పచ్చి మిర్చి తరుగు, ఉల్లి కాడల తరుగు వేసి వేయించాలి తయారైన మంచూరియాలను వేసి అన్నీ కలిసేలా కలుపుతుండాలి

చిన్న గిన్నెలో కొద్దిగా కార్న్‌ఫ్లోర్, తగినన్ని నీళ్లు వేసి పల్చగా పిండి కలిపి, బాణలిలోని మంచూరియాల మీద వేసి కలపాలి సోయాసాస్, అజినమోటో వేసి మరోమారు కలిపి రెండు నిమిషాలలో దింపేసి, టొమాటో సాస్‌తో సర్వ్‌చేయాలి.



# అజర్‌బైజాన్ - అర్మేనియా సంఘర్షణ

## 3వ ప్రపంచ యుద్ధానికి దారితీస్తుందా....!

1988లో రష్యా విడిపోయిన తరువాత ఏర్పడిన రెండు స్వతంత్ర దేశాలైన అజర్‌బైజాన్ మరియు అర్మేనియా (ఆర్ట్సాక్ రిపబ్లిక్‌తో కలిసి)ల మధ్య వివాదాస్పద 'నగోర్నో – కరాబఖ్' సరిహద్దుల్లో ఆనాడు ప్రారంభమైన భీకర సైనిక సంఘర్షణ నేటి వరకు జరుగుతూనే ఉన్నది. ప్రస్తుతం అజర్‌బైజాన్ (దేశ జనాభా ఒక కోటి) పక్షాన టర్కీ, సిరియన్ ఆర్మీ, ఇరాన్ మరియు ఇజ్రాయిల్ దేశాలు అండగా నిలిచాయి. అదే విధంగా అర్మేనియా (దేశ జనాభా 3 లక్షలు) పక్షాన రష్యా మరియు సిరియన్ అర్మేనియన్లు అండగా ఉన్నారు. దీర్ఘకాలంగా రెండు దేశాల మధ్య సరిహద్దు వివాదాలు జరుగుతూనే ఉన్నాయి. ఇటీవల 27 సెప్టెంబర్ 2020 నుండి తీవ్ర ఘర్షణ మరోసారి నగోర్నా – కరాబఖ్ సరిహద్దు వద్ద ప్రారంభమైంది. యుద్ధ వాతావరణం తీవ్రరూపం దాల్చగా రెండు పక్షాలు వారి వారి దేశాల్లో మార్షల్ చట్టం అమలు చేస్తూ కర్ఫ్యూ విధించడం సంఘర్షణ తీవ్రతను తెలియజేస్తున్నాయి. ఈ విషమ పరిస్థితిని గమనిస్తున్న ఐక్యరాజ్యసమితి రెండు దేశాలు సంఘర్షణ మార్గాన్ని వీడి, చర్చలను జరుపాలని సూచిస్తున్నది. నేడు అర్మేనియాలో 65,000 సైనికబలం మరియు అజర్‌బైగాన్‌లో 66,950 సైనికబలం ఉన్నది. 1988 నుండి నేటి వరకు ఇరుపక్షాలలో కలుపుకొని 40,000 వరకు ప్రాణ నష్టం జరగడం విచారకరం. ఈ తీవ్ర సంఘర్షణ వెనుక రష్యా – టర్కీ మరియు ఇరాన్ – ఇజ్రాయిల్‌ల మధ్యగల విభేధాల హస్తం కూడా ఉన్నదని అర్థం అవుతోంది. ఈ భీకర పోరులో రెండు దేశాలు అపార సైనిక నష్టాలను చవిచూచాయని తెలుతోంది. జూన్ 2020 నుండి రెండు పక్షాల మధ్య తీవ్ర యుద్ధం జరుగుతూ, అపార నష్టాలను మిగులుస్తోంది. ఇరు పక్షాలు హెవీ ఆర్టిలరీ, ఆర్మర్డ్ వార్‌ఫేర్, యుద్ధ ట్యాంకులు మరియు డ్రోన్ వార్‌ఫేర్‌లకు సర్వసన్నద్ధంగా ఉంచారని తెలుస్తున్నది. 27 సెప్టెంబర్ నుండి నేటి వరకు (04,అక్టోబర్) అజర్‌బైజాన్ మరియు అర్మేనియా పక్షం మధ్య భీకర పోరు జరుగుతూనే ఉంది. ఈ పోరులో అజర్‌బైగాన్ పక్షాన 2,290 మంది సైనికులు అమరత్వం పొందగా, 21 సాధారణ పౌరులు మరణించగా, 3,600 మంది గాయపడ్డారని అంచనా. దీనికి తోడుగా 247 యుద్ధ ట్యాంకులు, 13 యుద్ధ హెలీకాప్టర్లు, 11 ఎయర్ క్రాఫ్టులు, 39 ఆర్మడ్ ఎక్విప్‌మెంట్ ధ్వంసం అయ్యాయి. అర్మేనియా పక్షాన 2,300 సైనికులు ప్రాణ త్యాగం, 14 మంది సాధారణ పౌరుల మరణాలు జరిగాయి. వీరితో పాటు 200 ట్యాంకులు, 110 మిలటరీ వాహనాలు, 228 ఆర్టిలరీ వ్యవస్థలు, 5 ఆయుధ కేంద్రాలు, 50 ఆంటీ–ట్యాంక్ వెపన్స్ మరియు 300 వాయు రక్షణ వ్యవస్థలు ధ్వంసం కావచ్చని తెలుస్తోంది. 1994 నిర్ణయం ప్రకారం కాల్పుల విరమణతో యుద్ధ వాతావరణం తాత్కాలికంగా సద్దుమనిగింది. అర్మేనియా జనాభా అధికంగా ఉన్న నగోర్నో–కరాబఖ్ సరిహద్దు ప్రాంతం అంతర్జాతీయ గుర్తింపు ప్రకారం అజర్‌బైజాన్ భూభాగమే అయినప్పటికీ ప్రస్తుతం ఆర్ట్సాక్ రిపబ్లిక్ అదీనంలో ఉన్నది. ఈ భూభాగం కోసం మూడు దశాబ్దాలుగా రెండు దేశాల మధ్య సంఘర్షణలు తరుచుగా జరుగుతూనే ఉన్నాయి. ఐరాస అంతర్జాతీయ మధ్యవర్తిత్వం కూడా సమస్యకు సరైన పరిష్కారాన్ని చూపలేక పోయింది. కాలక్రమంలో పలు మార్లు కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించి 2016 మరియు జూన్ 2020ల్లో అజర్‌బైగాన్ – అర్మేనియా పక్షాల మధ్య సరిహద్దుల్లో తీవ్ర సంఘర్షణలు జరిగాయి. ఈ వివాదాలను ఆసరాగా చేసుకొని టర్కీ, సిరియా, ఇరాక్ మరియు గ్రీస్‌లు తమ స్వార్థ ప్రయోజనాలతో అగ్నికి ఆజ్యం పోస్తూనే ఉన్నాయి. అర్మేనియా దేశానికి పరోక్షంగా అమెరికా మద్దత్తు ఉందంటున్నారు.

ఈ దేశానికి ఆయుధ సరఫరా చేసే దేశాలుగా చైనా, ఇండియా, ఉక్రేన్, గ్రీస్, సెర్బియా, జోర్డన్‌లు ఉన్నాయి. అజర్‌బైగాన్‌కు ఆయుధ సరఫరా చేసిన దేశాలలో ఇజ్రాయిల్, టర్కీ, కెనడా, జెక్ రిపబ్లిక్, బెలారస్ లాంటివి ఉన్నాయి. అజర్‌బైజాన్ ముస్లిం దేశంగా మరియు అర్మేనియా క్రిస్టియన్ దేశంగా పేరును పొందాయి. పరిమాణంలో రెండు దేశాలు చాలా చిన్నవిగా కనిపించినప్పటికి, వీటి మధ్య భీకర పోరు ఇలాగే కొనసాగితే ప్రపంచ దేశాలు తటస్థ స్థితిని వీడి ఏదో ఒక పక్షం చేరాల్సి రావచ్చు.

అదే జరిగితే యుద్ధ తీవ్రత పెరుగుతూ, 3వ ప్రపంచ యుద్ధం జరిగే అవకాశం కొట్టిపారేయలేమని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఈ సందిగ్ధ స్థితిలో అంతర్జాతీయ సమాజం, ముఖ్యంగా ఐరాస సకారాత్మక చొరవతో సరిహద్దు వివాదాలను పరిష్కరిస్తూ, విశ్వశాంతిని నెలకొల్పే ప్రయత్నాలు సఫలం చేయాలని ఆశిద్దాం.

# ముప్పు ముంగిట వన్యప్రాణులు



వన్యప్రాణులు ముప్పు ముంగిట మనుగడ సాగిస్తున్నాయి. వాటికి సహజ ఆవాసాలైన అడవులను స్వార్థపరులైన మనుషులు ఆక్రమించుకుంటూ ఉండటంతో అవి ఆవాసాన్నే కాదు, అర్థంతరంగా ఆయువునూ కోల్పోతున్నాయి. గడచిన యాభయ్యేళ్ల కాలంలో భూమ్మీద మనుషుల జనాభా రెట్టింపును మించి పెరిగింది. ఇదే కాలంలో వన్యప్రాణుల జనాభా మూడింట రెండు వంతులకు పైగా తగ్గిపోయింది. కొన్ని జాతుల వన్యప్రాణులు పూర్తిగా కనుమరుగైపోయాయి. ఇంకొన్ని అంతరించిపోయే దశలోకి చేరుకున్నాయి. ఇదే రీతిలో వన్యప్రాణులు మరింతగా కనుమరుగైతే, పర్యావరణ సమతుల్యత దారుణంగా దెబ్బతిని, ఆ పరిస్థితి మనుషుల మనుగడకే ముప్పుగా మారే ప్రమాదం లేకపోలేదు.

వన్యప్రాణుల మనుగడకు సంబంధించి ఇటీవల విడుదలైన 'లివింగ్ ప్లానెట్ ఇండెక్స్' నివేదిక ఆందోళన కలిగించేదిగా ఉంది. వరల్డ్ వైల్డ్ లైఫ్ ఫండ్ (డబ్ల్యూడబ్ల్యూఎఫ్) ఇంటర్నేషనల్, జువాలాజికల్ సొసైటీ ఆఫ్ లండన్ సహకారంతో 'లివింగ్ ప్లానెట్ ఇండెక్స్'%--%2020 తన నివేదికను రూపొందించింది. భూగోళంపై నివసించే సమస్త వన్యప్రాణులనూ ఇందులో లెక్కలోకి తీసుకోకపోయినా, వెన్నెముక గల 4000 వేల వన్యజంతువుల జాతులను పరిగణనలోకి తీసుకుంది. వీటి సంఖ్య 1970 నాటితో పోల్చితే 2016 నాటికి సగటున 68 శాతం మేరకు తగ్గిపోయింది. వ్యవసాయ విస్తరణ, అడవుల నరికివేత పెరగడం వల్లనే ఈ పరిస్థితి తలెత్తినట్లు 'లివింగ్ ప్లానెట్ ఇండెక్స్' వెల్లడించింది. కోట్లాది సంవత్సరాలుగా భూమిపై మనుగడ సాగిస్తున్న వన్యజీవులు కేవలం అర్ధశతాబ్ది వ్యవధిలోనే ఈ స్థాయిలో తగ్గిపోవడమంటే, ఈ పరిణామాన్ని రెప్పపాటు కాలంలో సంభవించిన మార్పుగా పరిగణించాలని డబ్ల్యూడబ్ల్యూఎఫ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ జనరల్ మార్కో లాంబెర్టిని అభిప్రాయపడ్డారు.

**బార్బరీ లయన్, బాక్ట్రియన్ ఒంటె**

**ఎందుకు ఈ పరిస్థితి..?** గడచిన అర్ధశతాబ్ది కాలం లోనే వన్యప్రాణుల సంఖ్య ఇంత దారుణంగా తగ్గిపోవడానికి కారణాలు చాలానే ఉన్నాయి. ఇదే కాలంలో మనుషుల జనాభా రెట్టింపును మించి పెరిగింది. మనుషుల వినిమయం అంతకు మించి పెరిగింది. డబ్ల్యూడబ్ల్యూఎఫ్ ఇంటర్నేషనల్ చెబుతున్న ప్రకారం%--% భూమికి గల తన సహజ వనరుల పునరుత్పాదక శక్తితో పోలిస్తే, 1970 సంవత్సరానికి ముందు వరకు మానవుల పర్యావరణ అడుగుజాడలు తక్కువగానే ఉండేవి. అందువల్ల మనుషులు అటవీ సంపదను వాడుకుంటూ వచ్చినా, అప్పట్లో అంతగా ఇబ్బంది ఉండేది కాదు. ఇప్పుడైతే మనుషులు భూమికి గల సహజ వనరుల పునరుత్పాదన సామర్థ్యానికి మించి ఒకటిన్నర రెట్లు ఎక్కువగా సహజ వనరులను ఇష్టానుసారం వాడేసుకుంటున్నారు.

గడచిన యాభై ఏళ్లలో భారీగా పెరిగిన పరిశ్రమలు అడవులను, గడ్డిభూములను వ్యవసాయ క్షేత్రాలుగా మార్చేయడం గణనీయంగా పెరిగింది. దీనికి తోడు పరిశ్రమల నుంచి వెలువడుతున్న కాలుష్యం, తరచుగా అడవుల్లో చెలరేగుతున్న కార్చిచ్చులు వన్యప్రాణులను వేగంగా హరించేస్తున్నాయి. ప్రస్తుతం భూమిపైనున్న స్థలభాగంలో మూడోవంతు, మంచినీటి వనరుల్లో నాలుగింట మూడువంతులు కేవలం ఆహార ఉత్పాదన కోసమే వినియోగమవుతున్నాయి. మనుషులు మనుగడ సాగిస్తున్న భూమిపై ఈ పరిస్థితి ఉంటే, సముద్రాల పరిస్థితి మరీ దారుణంగా మారింది. సముద్రాల్లోని మత్స్యవనరులను మనుషులు వినియోగించుకోవాల్సిన దాని కంటే 75 శాతం అదనంగా వినియోగించుకుంటున్నారు.

**కరీబియన్ మాంక్ సీల్, టాస్మానియన్ టైగర్**

కొన్ని ప్రాంతాల్లో పరిస్థితి మరీ దారుణం భూమిపైనున్న వన్యప్రాణులు కొన్ని ప్రాంతాల్లో మరింత వేగంగా కనుమరుగైపోతున్నాయి. ముఖ్యంగా మధ్య అమెరికా, దక్షిణ అమెరికా ప్రాంతాల్లో పరిస్థితి మరీ దారుణంగా ఉంటోంది. ఈ ప్రాంతాల్లో గడచిన యాభై ఏళ్లలో వన్యప్రాణుల సంఖ్య ఏకంగా 94 శాతం మేరకు తగ్గిపోయింది. ఇలాంటి పరిణామం కచ్చితంగా మన ప్రపంచంపై ప్రభావం చూపుతుందని లాంబెర్టిని హెచ్చరిస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా పనిచేస్తున్న నలభై స్వచ్ఛంద సంస్థలు, విద్యా పరిశోధన సంస్థలు వేర్వేరుగా జరిపిన అధ్యయనాల్లోని సమాచారాన్ని క్రోడీకరించుకుని, 'లివింగ్ ప్లానెట్' తన నివేదికలోని సమాచారాన్ని సవరించుకుని, ఇటీవలే దానిని విడుదల చేసింది.ఈ నివేదికను 'ద నేచర్' జర్నల్ ప్రచురించింది. ఇందులో వన్యప్రాణుల పరిరక్షణ కోసం ప్రపంచ దేశాలన్నీ తక్షణమే చేపట్టవలసిన చర్యలను కూడా సూచించింది. "ఈ పరిస్థితిపై మనం తక్షణమే స్పందించాలి. జీవ వైవిధ్యం నాశనమవుతున్న వేగంతో పోల్చుకుంటే, ప్రభుత్వాలు చేపడుతున్న చర్యల వల్ల మొదలైన జీవ వైవిధ్య పునరుద్ధరణ వేగం చాలా తక్కువగా ఉంటోంది. ఇక ఏమాత్రం జాప్యం చేసినా మానవాళి భారీ మూల్యం చెల్లించుకోక తప్పదు. జీవ వైవిధ్యాన్ని తిరిగి యథాస్థితికి తీసుకురావాలంటే కొన్ని దశాబ్దాల కాలం పట్టవచ్చు" అని 'లివింగ్ ప్లానెట్' అధ్యయనంలో పాల్గొన్న పరిశోధకుడు డేవిడ్ లీక్లీర్ ఆందోళన వ్యక్తం చేశారు.

**వేటాడి చంపేస్తున్నారు** అరుదైన వన్యప్రాణులను సైతం వేటగాళ్లు వేటాడి చంపేస్తున్నారు. ఇదివరకటితో పోలిస్తే, మాంసం కోసం వన్యప్రాణుల వేట గత యాభయ్యేళ్లలో గణనీయంగా పెరిగింది. సెంటర్ ఫర్ ఇంటర్నేషనల్ ఫారెస్ట్రీ రీసెర్చ్ అంచనా ప్రకారం ప్రపంచవ్యాప్తంగా ఏటా 60 లక్షల టన్నుల వన్యప్రాణుల మాంసం అక్రమ మార్కెట్లకు తరలుతోంది. కేవలం బ్రెజిల్‌లోని అమెజాన్ అడవుల నుంచి 2 వేల కోట్ల డాలర్ల (రూ.1.47 లక్షల కోట్లు) విలువ చేసే వన్యప్రాణుల మాంసం ఇతర దేశాలకు అక్రమంగా ఎగుమతి అవుతోంది. వ్యక్తిగత లగేజీల్లో దాచి ఇలా తరలిస్తుండగా పారిస్ ఎయిర్‌పోర్టులో ఏటా పట్టుబడే వన్యప్రాణుల మాంసం 260 టన్నుల వరకు ఉంటోంది. ఇక మిగిలిన అంతర్జాతీయ విమానాశ్రయాలకు, నౌకాశ్రయాలకు చేరుతున్న మాంసం ఏ పరిమాణంలో ఉంటుందో ఊహించుకోవాల్సిందే!

**ఇవి ఇప్పటికే అంతరించాయి** అడవుల నరికివేత, కార్చిచ్చులు, కాలుష్యం, వేట తదితర కారణాల వల్ల ఇప్పటికే చాలా వన్యప్రాణులు పూర్తిగా కనుమరుగై పోయాయి. గడచిన వందేళ్లలో దాదాపు 500 జాతులకు చెందిన జంతువులు, పక్షులు అంతరించిపోయాయి. గోల్డెన్ టోడ్ (బంగారు వన్నె కప్ప), రామచిలుకల జాతికి చెందిన కరోలినా పారాకీట్, కోడి జాతికి చెందిన హీత్ హెన్, కంగారు తరహా జాతికి చెందిన టాస్మానియన్ టైగర్, పెద్దపులుల్లో ఒక జాతి అయిన కాస్పియన్ టైగర్, కరీబియన్ మాంక్ సీల్, ఖడ్గమృగం జాతికి చెందిన వెస్టర్న్ బ్లాక్ రినో, పింటా ఐలాండ్ తాబేలు, సింహాల జాతిలో అరుదైన బార్బరీ లయన్, షోంబర్క్ జింకలు వంటివి గత వందేళ్లలోనే ఉనికిలో లేకుండా పోయాయి.

**క్లౌడెడ్ చిరుతపులి, పంగోలిన్** భారత్‌లో వన్యప్రాణుల పరిస్థితిగడచిన శతాబ్ద కాలంలో మన భారత్‌లో కూడా కొన్ని జంతువులు పూర్తిగా కనుమరుగైపోయాయి. వాటిలో చిరుత జాతికి చెందిన ఇండియన్ చీతా, అడవి దున్నల జాతికి చెందిన ఇండియన్ అరోక్, సుమత్రా ఖడ్గమృగాలు, శివాతెరియం (దీనిని శివుడి వాహనంగా భావించేవారు) వంటి భారీ జంతువులు సైతం అంతరించిపోయాయి. భారత్‌లో నెలకొన్న పరిస్థితులు వన్యప్రాణుల మనుగడకు నానాటికీ ప్రమాదకరంగా మారుతున్నాయి. వన్యప్రాణుల పరిరక్షణ కోసం ప్రభుత్వం 1972లో వన్యప్రాణుల పరిరక్షణ చట్టాన్ని అమలులోకి తెచ్చినా, మాంసం కోసం, జంతు శరీర భాగాల కోసం వన్యప్రాణుల వేట జరుగుతూనే ఉంది.చట్ట ప్రకారం వన్యప్రాణుల వేట, తరలింపు వంటి చర్యలను శిక్షార్హమైన నేరాలుగా పరిగణిస్తున్నా, వేటగాళ్లు వీటిని బేఖాతరు చేస్తూ, యధేచ్ఛగా వన్యప్రాణులకు ముప్పు తెచ్చిపెడుతున్నారు. జీవవైవిధ్యం గల దేశాల్లో భారత్ ఒకటి. ప్రపంచంలోని 6.5 శాతం వన్యప్రాణులు భారత్‌లోనే ఉన్నాయి. ప్రపంచవ్యాప్తంగా గల స్తన్యజీవుల్లో 7.6 శాతం, పక్షిజాతుల్లో 12.6 శాతం భారత్‌లో కనిపిస్తాయి. భారత్‌లో ఎక్కువగా వేటగాళ్ల బారిన పడుతున్న వాటిలో పెద్దపులులు, ఖడ్గమృగాలు, ఏనుగులు, నక్షత్ర తాబేళ్లు వంటివి ఉంటున్నాయి.చర్మం కోసం, పంజా, గోర్లు, ఇతర శరీర భాగాల కోసం వేటగాళ్లు పెద్దపులులను వేటాడుతున్నారు. చైనీస్ సంప్రదాయ వైద్యంలో పెద్దపులి శరీర భాగాలకు విపరీతమైన గిరాకీ ఉంది. దంతాల కోసం ఏనుగులను, కొమ్ముల కోసం ఖడ్గమృగాలను పొట్టన పెట్టుకుంటున్నారు. వీటిని గృహాలంకరణలుగా వాడటంపై రకరకాల నమ్మకాలు ప్రచారం ఉండటంతో వీటికీ గిరాకీ ఎక్కువగానే ఉంటోంది. ఫెంగ్‌షుయి నమ్మకాల కారణంగా కొన్ని దేశాల్లో నక్షత్ర తాబేళ్లను పెంచుకుంటున్నారు. సాధారణంగా వీటిని సజీవంగానే విదేశాలకు తరలిస్తుంటారు చైనా, మలేసియా, ఇండోనేసియా వంటి దేశాల్లో పులులు, ఖడ్గమృగాల శరీర భాగాలకు విపరీతమైన గిరాకీ ఉండటంతో అక్రమ మార్గాల గుండా వీటిని తరలిస్తున్నారు. ఇదివరకటి కాలంలో అడవి జంతువుల వేట కోసం వేటగాళ్లు ఉచ్చులు, మామూలు తుపాకులు ఎక్కువగా వాడేవారు. ఇటీవలి కాలంలో భారీ జంతువులను వేటాడటానికి అధునాతనమైన తుపాకులతో పాటు కొందరు పశు వైద్యులు జంతువులకు శస్త్రచికిత్సలు చేసేటప్పుడు వాడే మత్తుమందులు, విషం సైతం వినియోగించి, జంతువులను మట్టుబెడుతున్నారని 'ఇంటర్నేషనల్ యూనియన్ ఫర్ ది కన్జర్వేషన్ ఆఫ్ నేచర్ (ఐయూసీఎన్) వెల్లడించింది. భారతీయ ఖడ్గమృగాలు (ఇండియన్ రినో) ఒకప్పుడు పాకిస్తాన్, భారత్, బంగ్లాదేశ్, నేపాల్, భూటాన్ భూభాగాల్లో విరివిగా కనిపించేవి. ప్రస్తుతం వాటి సంఖ్య 2,500 లోపే ఉండటంతో అతి అరుదుగా మాత్రమే కనిపిస్తున్నాయి

# ఐదు ఏపీ గ్రామాలు తెలంగాణలో విలీనానికి కాంగ్రెస్ హామీ

గుండాల, కన్నాయిగూడెంలను తిరిగి తెలంగాణలో కలపాలన్న డిమాండ్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన నాటి నుంచి ఉంది. వీటిని వెనక్కి తీసుకొస్తేనే భద్రాచలం సమగ్రాభివృద్ధి సాధ్యమన్న వాదన రాజకీయ పక్షాల్లో ఉంది. అయితే ఇది సంక్లిష్టమైన డిమాండ్. ఏపీలో కలిసిన ఈ ఐదు గ్రామాలు తిరిగి తెలంగాణలో కలుస్తాయో లేదో తెలియదు. కానీ రాజకీయ పార్టీలకు మాత్రం ఎన్నికల అస్త్రంగా అధికారంలో ఉన్న పార్టీలను ఇరుకున పెట్టేందుకు ఉపయోగపడుతున్నాయి. ఏపీలో ఏడు మండలాలు కలపాల్సి వచ్చినప్పుడు భద్రాచలం ఆలయ ప్రాంతాన్ని తెలంగాణకు వదిలేసి, మిగతా మండలం మొత్తం ఆంధ్రాకు కేటాయిద్దాం అని చట్టం చేశారు. ఇక్కడ ఒక సాంకేతిక సమస్య ఏమంటే భద్రాచలం పట్టణం మొత్తం అనంటే, కేవలం భద్రాచల పట్టణం మాత్రమేనన్న సాంకేతిక పదజాలంలో తెలంగాణకు భద్రాచలం మాత్రమే ఇచ్చి, భద్రాచలంలోని పంచాయతీలు ముఖ్యంగా, తెలంగాణ ప్రాంతంలో ఉన్న ఎటపాక, పిచ్చుకలపాడు, కన్నాయిగూడెం, భద్రాచలం నెత్తిన ఉన్న పురుషోత్తపట్నం, దానికి ఆనుకొని ఉన్న గుండాల గ్రామాలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కేటాయించారు.

### భద్రాచలానికి ముంపు లేకుండా చేసే కరకట్ట నిర్మాణాల్లో ఈ గ్రామాలే కీలకం

ఈ ఐదు పంచాయతీలు భద్రాచలం పట్టణంలో అంతర్భాగం. గోదావరికి భారీ వరద వస్తే భద్రాచలం పట్టణానికి వరద ముప్పు ఉంటుంది. ఆ ఐదు గ్రామాలను తెలంగాణకు కేటాయిస్తే ఆయా ఊర్ల నుంచి కరకట్ట నిర్మించి గోదావరి వరదల నుంచి భద్రాచలం పట్టణానికి శాశ్వతంగా రక్షణ కల్పించాలని ప్రభుత్వం భావిస్తున్నది. ఏడాదిన్నర కిందట గోదావరికి పెద్ద సంఖ్యలో వరదలు పోటెత్తాయి. భద్రాచలం పట్టణం ముంపునకు గురైంది. ఈ క్రమంలో ఐదు గ్రామాలను తెలంగాణకు ఇవ్వాలని అప్పటి ప్రభుత్వం ఏపీకి విజ్ఞప్తి చేసింది. భద్రాచలం పట్టణానికి ముంపు లేకుండా ఉండేందుకు ఆయా గ్రామాలను తెలంగాణకు తిరిగి ఇవ్వాలన్నారు. ఈ క్రమంలోనే ఆయా గ్రామాల పంచాయతీలు తెలంగాణలో కలపాలంటూ తీర్మానం చేసి ఏపి ప్రభుత్వానికి పంపాయి. కానీ ఏపీ వైపు నుంచి స్పందన లేదు.

### భౌగోళికంగా ఏపీ సరిహద్దులకు దూరంగా ఐదు గ్రామాలు

కన్నాయిగూడెం, ఎటపాక, పిచుకలపాడు గ్రామ పంచాయతీలు అటు తెలంగాణ, ఇటు తెలంగాణ మధ్య ఆంధ్రాలో ఉన్నాయ్. భద్రాచలం నుంచి చర్ల జాతీయ రహదారి వైపునకు పర్ణశాలతో పాటు భద్రాచలం నియోజకవర్గంలోని దుమ్ముగూడెం, చర్ల, వెంకటాపురం, వాజేడు మండలాలకు వెళ్లాలన్నా ఏపీ పరిధిలోని ఈ మూడు పంచాయతీలను దాటుకొని వెళ్లాల్సి ఉంటుంది. పోలవరం ప్రాజెక్ట్ కోసం సేకరిస్తున్న లక్ష ఎకరాలకు పైగా భూమి తెలంగాణ నుంచి ఏపీలో విడదీసిన ఏడు మండలాల పరిధిలోనే ఉంది. ఈ ఐదు గ్రామాలు ముంపు గ్రామాలు కావు. అందుకే ఇచ్చేయమని తెలంగాణ కోరుతోంది. ఈ ఐదు గ్రామాల ప్రజలు సాంకేతికంగా ఏపీలో ఉన్నారు. కానీ వీరి అవసరాలన్నీ తెలంగాణ ప్రభుత్వమే తీరుస్తోంది. ఐదు గ్రామాల విద్య, వైద్యం, ఉపాధి పరంగా జిల్లా కేంద్రానికి దూరమయ్యాయి. నేటికీ ఈ ఐదు గ్రామాల్లోని విద్యార్థులు పదవ తరగతి చదువుకోవాలంటే సుమారు 30 కిలోమీటర్లు ప్రయాణం చేయాల్సి ఉంటుంది. ఆ గ్రామాల ప్రజలకు ప్రభుత్వ వైద్యం కావాలంటే మళ్లీ భద్రాచలం ప్రభుత్వ ఆస్పత్రే సేవలు అందిస్తోంది.

### గ్రామాలను ఏపీ ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో మరో సమస్య

ఈ గ్రామాలను ఏపీ ప్రభుత్వం తమ పరిధిలో ఉందన్న విషయాన్ని పెద్దగా పట్టించుకోవడం లేదు. అక్కడి ప్రజలు అటు తెలంగాణకు ఇటు ఏపీకి కాకుండా పోతున్నారు. దీంతో అక్కడి గ్రామాలు తమను తెలంగాణలో కలపాలని డిమాండ్ చేస్తున్నాయి. కానీ ఇది రాజకీయ అంశంగానే ఉంది. ఎవరి రాజకీయ ప్రయోజనాలు ఎలా ఉన్నా ఐదు గ్రామాల అంశం మాత్రం పార్టీలకు ప్రచార వస్తువుగా మారిపోయాయి. ఏపీ, తెలంగాణ చర్చించి ఒక అవగాహనకు వస్తేగానీ కేంద్రం చర్యలు తీసుకోలేదు. కానీ రాజకీయంగా ఈ ఐదు ఊళ్ల రాజకీయం మేనిఫెస్టోలకు ఎక్కేసింది.

# ప్రజ్వల్ రేవణ్ణకి బ్లూ కార్నర్ నోటీస్

కర్ణాటక హోం మంత్రి జి పరమేశ్వర తెలిపారు.

### హెచ్‌డీ రేవణ్ణ అరెస్ట్..

ఇప్పటికే ఈ కేసులో ప్రజ్వల్ రేవణ్ణ తండ్రి హెచ్‌డీ రేవణ్ణని పోలీసులు అరెస్ట్ చేశారు. పని మనిషి కిడ్నాప్ కేసులో ఆయన అరెస్ట్ అయ్యారు. బాధితురాలి కొడుకు ఫిర్యాదుతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. హెచ్‌డీ రేవణ్ణ ఇంట్లో ఐదేళ్ల పాటు పని చేసిన మహిళ తమకు వ్యతిరేకంగా సాక్ష్యం చెబుతుందన్న భయంతో కిడ్నాప్ చేయించినట్టు ఆరోపణలు వచ్చాయి. హెచ్‌డీ రేవణ్ణ సన్నిహితుడు ఆ మహిళను కార్ ఎక్కించుకుని ఆ తరవాత ఇంటికి తీసుకురాలేదని ఆమె కొడుకు ఫిర్యాదు చేశాడు. దీనిపై విచారణ చేపట్టిన పోలీసులు రేవణ్ణని అదుపులోకి తీసుకున్నారు. ఇంట్లో ఉండగానే ఆయనను అరెస్ట్ చేశారు. ప్రస్తుతం కర్ణాటక రాజకీయాల్లో ఈ అంశం పెద్ద దుమారమే రేపుతోంది. లోక్‌సభ ఎన్నికల సమయంలో ఇలాంటి పరిణామాలు జరుగుతుండడం కీలకంగా మారింది. ఇప్పుడు ప్రజ్వల్ రేవణ్ణకి బ్లూ కార్నర్ నోటీస్ ఇవ్వడం ఇంకాస్త అలజడి పెంచింది.

### ఏంటీ బ్లూ కార్నర్ నోటీస్.?

ఇంటర్పోల్ వెబ్‌సైట్ వెల్లడించిన వివరాల ప్రకారం బ్లూ కార్నర్ నోటీస్ అంటే ఓ నేరస్థుడికి సంబంధించిన పూర్తి వివరాలు సేకరించడం. ఓ నేరస్థుడు వేరే దేశానికి పారిపోయినప్పుడు అక్కడి పోలీసులు ఆ వ్యక్తికి సంబంధించిన సమాచారాన్ని వెల్లడించాల్సి ఉంటుంది. కానీ బ్లూ కార్నర్ నోటీస్ లేకుండా ఆ వివరాలు ఇవ్వడానికి వీల్లేదు. ఒక్కసారి ఈ నోటీస్ జారీ అయితే అందుకు అనుమతి లభిస్తుంది. సిబిఐ ఈ బ్లూ కార్నర్ నోటీస్‌లనే బి సిరీస్ నోటీసుగా పిలుస్తుంది. వీటినే ఎంక్వయిరీ నోటీసుగానూ పరిగణిస్తారు. తప్పించుకుని పారిపోయిన వ్యక్తి ఆచూకీ కనుగొనేందుకు స్థానిక పోలీసులు సహకరించడం ఇందులో భాగమే. ఉదాహరణకు 2020లో నిత్యానంద ఆచూకీని కనిపెట్టేందుకు ఇంటర్‌పోల్ బ్లూ కార్నర్ నోటీస్ జారీ చేసింది. గుజరాత్ పోలీసుల విజ్ఞప్తి మేరకు ఈ నోటీస్ ఇచ్చింది.

# ప్రతి పేద కుటుంబానికి ఏడాదికి రూ.లక్ష

శిక్షణతో పాటు రూ.8,500 భృతి అందిస్తాం. అటవీ భూములపై మొదటి హక్కులు ఆదివాసులవే. ఆ భూ సమస్యలు వీలైనంత త్వరగా పరిష్కరిస్తాం. కులగణన, ఆర్థిక సర్వే చేస్తాం. ప్రస్తుతం ఉన్న 50 శాతం రిజర్వేషన్ల పరిమితి ఎత్తేస్తాం. ఉపాధి హామీ వేతనాన్ని రూ.400కు పెంచుతాం.' అని రాహుల్ గాంధీ హామీలు ఇచ్చారు. బీజేపీ ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టి రాజకీయాలు చేస్తోందని రాహుల్ మండిపడ్డారు. రాజ్యాంగాన్ని మట్టుబెట్టేందుకు చూస్తోందని ధ్వజమెత్తారు. బీసీ, ఎస్సీ, ఎస్టీల అభ్యున్నతికి కాంగ్రెస్ కట్టుబడి ఉందని రాహుల్ అన్నారు.

### బీజేపీపై సీఎం రేవంత్ విమర్శలు

నిర్మల్ జన జాతర సభలో రాహుల్ గాంధీతో పాటు సీఎం రేవంత్ రెడ్డి కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీజేపీపై విమర్శలు గుప్పించారు. 'ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన 6 గ్యారంటీల్లో ఇప్పటికే 5 అమలు చేశాం. తెలంగాణకు బీజేపీ గాడిద గుడ్డు ఇచ్చింది. ఆదిలాబాద్ అంటే నాకు ప్రత్యేక అభిమానం. అందుకే దత్తత తీసుకుని అభివృద్ధి చేసే బాధ్యత నేను తీసుకుంటాను. ఆదిలాబాద్‌లో మూతపడిన సీసీఐ పరిశ్రమను తెరిపిస్తాం. ఆగస్ట్ 15లోపు ఒకే విడతలో రూ.2 లక్షల రుణమాఫీ చేస్తాం. ఈ నెల 9లోపు రైతు భరోసా నిధులు ఖాతాల్లో జమ చేస్తాం.' అని సీఎం స్పష్టం చేశారు.

# కేటీఆర్, రేవంత్ మధ్య చీర పంచాయితీ

గ్యారంటీలు అమలు కాలేదంటూ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై స్పందిస్తూ "నువ్వు చీర కట్టుకుని ఆడపిల్లలా మంచిగా తయారై, ఆర్టీసీ బస్సు ఎక్కు కండక్టర్ నిన్ను టికెట్ డబ్బులు అడిగితే ఆరు గ్యారంటీలు అమలు కాలేదని అప్పుడు ఒప్పుకుంటాం లేకుంటే తాము ఇచ్చిన హామీలు అమలు అయినట్లే.." అంటూ కేటీఆర్‌కు తనదైన శైలిలో రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు.అయితే రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై కేటీఆర్ కూడా అదే స్థాయిలో కౌంటర్ ఇచ్చారు.

అదే నిర్మల్ సభలో పాల్గొన్న రాహుల్ గాంధీ మాట్లాడుతూ తెలంగాణలో ప్రతి ఆడబిడ్డకు నెలకు 2500 తమ అకౌంట్లో వేస్తున్నారంటూ చెప్పుకొచ్చారు. ఈ విషయాన్ని కోట్ చేస్తూ కేటీఆర్ ట్విట్టర్ వేదికగా కౌంటర్ వేశారు."రేవంత్ రెడ్డి నువ్వు కట్టుకుంటావా చీర లేదా రాహుల్ గాంధీకి కట్టిస్తావా? ఎక్కడ ఇస్తున్నారు నెలకు రూ.2,500 చుపిస్తావా, మరీ ఇన్ని పచ్చి అబద్ధాలా? తెలంగాణాలో ఉన్న 1.67 కోట్ల 18 ఏళ్ళు నిండిన ఆడబిడ్డలు అడుగుతున్నారు." అంటూ రాహుల్ గాంధీ వీడియోను కూడా జత చేస్తూ కౌంటర్ ఇచ్చారు కేటీఆర్. "వంద రోజుల్లో అన్నీ చేస్తానని మాట తప్పినందుకు కాంగ్రెస్‌ను బొంద పెట్టేది తెలంగాణ ఆడబిడ్డలే.. డైలాగులేమో ఇందిరమ్మ రాజ్యం అని, చేసేదేమో సోనియమ్మ జపం, కానీ మహిళా సంక్షేమంలో కాంగ్రెస్ సర్కారు పూర్తిగా వైఫల్యం. కేసిఆర్ కిట్ ఆగింది, న్యూట్రిషన్ కిట్ బంద్ అయింది, కళ్యాణలక్ష్మి నిలిచింది, తులం బంగారం అడ్రస్ లేదు. ఫ్రీ బస్సు కూడా ఓ బిల్డప్, అందులో సీట్లు దొరకవు, ముష్టి యుద్ధాలు చేసే దుస్థితి. అన్నింటినీ అటకెక్కించిన కాంగ్రెస్‌కు మహిళల ఓట్లడిగే హక్కు లేదని, చిల్లర మాటలు ఉద్దెర పనులు తప్ప నువ్వు నీ అసమర్థ ప్రభుత్వం చేసిందేమి లేదంటూ అందరికీ తెలిసిపోయింది." అంటూ ట్విట్టర్ వేదికగా కేటీఆర్ కౌంటర్ ఇచ్చారు.

## బీసీ, ఎస్సీ, ఎస్టీల రిజర్వేషన్లకు

# ప్రధాని మోదీ గ్యారంటీ

బరిలో నిలిచారు. ఉష్ణోగ్రత పెరిగితే రాహుల్ విదేశాలకు పారిపోతాడు. పేదలకు అండగా నిలిచే మోదీ కావాలా? రాహుల్ బాబా కావాలా?. దేశ వ్యాప్తంగా మోదీనే మళ్లీ రావాలని కోరుకుంటున్నారు.

### కాంగ్రెస్ ఓటు బ్యాంకు రాజకీయాలు

కాంగ్రెస్ నేతలు అయోధ్య రామ మందిరానికి కూడా వెళ్లలేదు. ఓటు బ్యాంకు అనే భయం అందుకు కారణం. వారి ఓటు బ్యాంకు గిరిజనులు, ఆదివాసీలు కాదు. కాంగ్రెస్ నేతల ఓటు బ్యాంకు ఒవైసీ ఓటు బ్యాంకు ఒక్కటే. మేం ఓటు బ్యాంకుకు భయపడే వాళ్లం కాదు. మేం కాశ్మీర్ 370 ఆర్టికల్ రద్దు చేస్తే రాజస్థాన్, తెలంగాణ ప్రజలకు దాంతో ఏం పని అని మల్లిఖార్జున ఖర్గే అంటున్నారు. తెలంగాణ ప్రజలు కశ్మీర్ కోసం కూడా ప్రాణమిస్తారు. ఉగ్రవాదుల నుంచి విముక్తి కలిగించే పని మోదీ చేస్తున్నారు.- అమిత్ షా

### మోడీ సర్కార్ వచ్చాక సర్జికల్ స్ట్రైక్

'సోనియా, మన్మోహన్ సర్కార్ ఉన్నప్పుడు ఆలియా, మాలియా, జమాలియా ఇంకెవరెవరో వచ్చి మనపై దాడులు చేసేవారు. కానీ ప్రధాని మోదీ సర్కార్ వచ్చాక సర్జికల్ స్ట్రైక్ జరిగింది. ప్రధానిగా ఉన్నది మన్మోహన్ కాదు మోడీ అని వాళ్లకు అప్పుడు అర్థమైంది. కరోనా టైంలో ఉచితంగా వ్యాక్సిన్ ఇస్తే ఎవరూ వేసుకోవద్దు అని రాహుల్ అన్నాడు. కానీ రాహుల్, ప్రియాంక గాంధీ ఎవరికీ కనిపించకుండా చీకట్లో వ్యాక్సిన్ వేసుకున్నారు. రిజర్వేషన్లను రద్దు చేస్తామని ఫేక్ వీడియోను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫార్వార్డ్ చేశాడు. రిజర్వేషన్లు రద్దు చేసేది లేదని మోదీ గ్యారంటీగా చెబుతున్నా. పదేండ్లు బీఆర్ఎస్ అవినీతి జరిగిందిఇప్పుడు కాంగ్రెస్ అవినీతి చేస్తోంది. ఇప్పుడు కాంగ్రెస్ తెలంగాణను ఏటీఎంగా మార్చుకుంది. అంబేద్కర్ ప్రాణహిత ప్రాజెక్టును పూర్తి చేయలేదు. నిరుద్యోగం పెరిగిపోయింది. గతంలో పేపర్ ఫ్యాక్టరీ ఉండేది, అది కూడా మూతపడిందని' అమిత్ షా అన్నారు.

### కాంగ్రెస్ ఇచ్చిన మతపరమైన రిజర్వేషన్లు అవసరమా?

కాంగ్రెస్ పార్టీ మతపరమైన రిజర్వేషన్లు ఇవ్వడాన్ని అమిత్ షా తప్పుపట్టారు. బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ముస్లిం రిజర్వేషన్లను రద్దు చేసి గిరిజనులు, ఆదివాసీ, దళితుల అభ్యున్నతికి కృషి చేస్తామన్నారు. గిరిజనులు, ఆదివాసీలు, దళితుల రిజర్వేషన్లను కాంగ్రెస్ పార్టీ ముస్లింలకు పంచుతోంది. తాము అధికారంలోకి వస్తే ట్రిపుల్ తలాక్ ను తిరిగి అమలు చేస్తామని రాహుల్ అంటున్నాడు. ముస్లిం పర్సనల్ లా ఆధారంగా పాలన చేయాలని కాంగ్రెస్ చూస్తోందని ఆరోపించారు. హైదరాబాద్ విమోచన దినోత్సవాన్ని కాంగ్రెస్, బీఆర్ఎస్ నిర్వహించలేదు కానీ బీజేపీ ప్రతి ఏటా అధికారికంగా నిర్వహిస్తుందని గుర్తుచేశారు.

# మందు బాబులూ...గోవా మద్యంతో జాగ్రత్త

రూ.200కి అమ్ముతున్నాడు. ఇప్పుడు గోవా నుంచి సెకండ్స్ మద్యం తెప్పిస్తున్నాడు. అది తాగితే కడుపులో మంట వచ్చి వెంటనే ఆరోగ్యం పాడవుతుంది. వైసీపీ మద్యాన్ని మాకొద్దంటూ అందరూ తిరుగుబాటు చేసే పరిస్థితికి వచ్చారు. ఎక్కడ చూసినా మోసం! ఒకప్పుడు రూ.1000 ఉన్న ట్రాక్టర్ ఇసుక ఇప్పుడు ఐదారు వేలు! ఇసుకలో కూడా డబ్బులు దోచేసిన దుర్మార్గుడు ఈ సైకో జగన్! ఎనిమిది సార్లు కరెంటు చార్జీలు పెంచాడు. నేనెప్పుడైనా కరెంటు చార్జీలు పెంచానా? నాది పరిపాలన సామర్థ్యం ఇది చేతగాని చెత్త పరిపాలన. పెట్రోల్, డీజిల్ ధరలు పెరిగాయి. పొరుగున ఉన్న కర్ణాటకలో తక్కువ ధరలకే లభిస్తుంటే... ఏపీలో ఏంటీ అరాచకం? ఏంటీ దోపిడీ? దీనిపై అడిగితే కేసులు, దౌర్జన్యాలు, హత్యలు! నిత్యావసర వస్తువుల ధరలు పెరిగాయా లేదా? మాట్లాడితే బటన్ నొక్కుతానంటున్నాడు. ఇప్పుడు అడుగుతున్నా నువ్వు బటన్ నొక్కేది ఎంత, బొక్కేది ఎంత? చివరికి భూగర్భ ఖనిజ సంపదను కూడా దోచేసే దుర్మార్గులు వీళ్లు. అన్నీ అయిపోయి ఇవాళ కొత్త వేషం వేశాడు. మీ ఆస్తులపై కన్నేశాడు. భూమి మీదేనా లేక జగన్ మోహన్ రెడ్డిదా? మీ భూమిపై జగన్ ఫొటో ఏంటి? భూమి మీది, ఫొటో జగన్ ది! దీన్ని ఏం చేయాలి? జగన్ నాన్న ఇచ్చాడా మీకు? వీళ్ల అమ్మ మొగుడు ఇచ్చాడా మీకు? వీళ్ల అమ్మమ్మ మొగుడు ఇచ్చాడా మీకు? వీళ్ల నాయనమ్మ మొగుడు ఇచ్చాడా? మీ ఆస్తిపై మీ పెద్దవాళ్ల ఫొటోలు ఉండాలి కానీ, ఈ చెత్త ఫొటో మీ పాస్ బుక్కుపై ఎందుకు? మేం అధికారంలోకి రాగానే ఇవన్నీ తీసేస్తాం. ఇదే కాకుండా మరొక భయంకరమైన చట్టం తీసుకువచ్చాడు. దాని ప్రకారం మీకు ఎలాంటి డాక్యుమెంట్స్ ఉండవు, టెన్ వన్ ఉండదు, అడంగల్ లేదు, ఎన్ కంబరెన్స్ సర్టిఫికెట్ ఉండదు మీ భూమి జగన్ చేతుల్లో ఉంటుంది నీ జుట్టు జగన్ పట్టుకని ఊగులాడుతుంటాడు.మనకు భూమి అనేది సెంటిమెంటు. వారసత్వంగా వచ్చే భూమి కొందరికి ఎకరం ఉంటుంది, మరొకరికి ఐదు ఎకరాలు ఉంటుంది మరొకరికి ఐదు సెంట్లే ఉంటుంది కొందరు భూమిని కష్టపడి కొనుక్కుంటారు. ఇది మనకు, పిల్లలకు జీవనాధారం. కానీ ఈ భూములను జగన్ పోర్టల్ లో పెట్టాడు. అమెరికాలో తన బినామీ పేరిట ఓ కంపెనీ పెట్టి మీ భూముల రికార్డులన్నీ అందులో పెడతాడట. మీరు ఆ భూమిని అమ్మాలంటే జగన్ నామినేట్ చేసిన వ్యక్తి ఆమోదం తెలపాలి. అదే భూమిలో వాటా ఉందంటూ వేరే వాళ్లు కూడా వచ్చారని ఆయన చెబితే ఇక ఆ భూమి వివాదాల జాబితాలోకి చేరిపోతుంది. మీరు ఆ భూమిని అమ్ముకోవడం కుదరదు. రైతులందరూ ఒకటే గుర్తుంచుకోండి 13వ తేదీన జగన్ పార్టీకి ఉరేయాలి. చరిత్రలో ఇలాంటి నీచుడ్ని ఎప్పుడైనా ముఖ్యమంత్రిగా చూశారా? తలచుకుంటే నాలాంటి వాడికే ఏమవుతుందో అనిపిస్తుంది. ఇవాళ ధర్మవరం సభకు అమిత్ షా వచ్చారు. మూడు రాజకీయ పార్టీలు కలిసి కూటమిగా ఏర్పడ్డాం. ఇది ప్రజలు గెలవాలి, రాష్ట్రం నిలబడాలి అని పెట్టుకున్న పొత్తు. అవినీతి పోవాలి, భూ కబ్జాలు పోవాలి, గూండాగిరీ పోవాలి, అమరావతి రాజధానిగా ఉండాలి, పోలవరం పూర్తి చేసి ప్రతి ఎకరాకు నీళ్లిచ్చేందుకే పొత్తు అని అమిత్ షా వివరించారు" అంటూ చంద్రబాబు పేర్కొన్నారు.

# షర్మిల రాజకీయాల్లోకి వచ్చి ఉండకూడదు

ఇదే ఇంటర్వ్యూలో జగన్ మరికొన్ని కీలక వ్యాఖ్యలు చేశారు. ఒక రాజకీయ కుటుంబంలో ఒక తరానికి ఒకరే నాయకత్వం వహిస్తారని ప్రస్తుతం వైఎస్ వారసుడిగా తాను ఉన్నందున షర్మిల రాజకీయాల్లోకి రాకుండా వ్యాపారాలు చూసుకుంటే బాగుండేదన్నారు. ఒకరు పార్టీకి నాయకత్వం వహిస్తున్నప్పుడు మరొకరు ఒకే కుటుంబం నుంచి వస్తే అది రాజకీయ పార్టీగా ఉండదని.. కుటుంబ ట్రస్ట్‌గా మారిపోతుందన్నారు. కుటుంబంలో మరొకరు పోటీగా వచ్చినప్పుడు అది కుటుంబ బంధాలను నాశనం చేస్తుందని మా విషయంలో ఇది రుజువైందన్నారు. ఈ విషయాన్ని షర్మిల కు చెప్పడానికి ఎప్పుడైనా ట్రై చేశారా అని ప్రశ్నించగా "ఆవిడ చంద్రబాబు మాట వింటుంటే తాను ఎలా చెప్పగలను" అన్నారు. ప్రతీ విషయం చంద్రబాబుతో సంబంధం ఉందని ఎలా చెప్పగలరు అంటే "తాను నా చెల్లెలు, నాకు తెలుసు కదా" అని బదులిచ్చారు

### షర్మిల వల్ల నష్టం ఏముండదు

షర్మిల ప్రచారం, కాంగ్రెస్ పార్టీ వల్ల తనకు ఎలాంటి నష్టం ఉండదని జగన్ చెప్పారు. కాంగ్రెస్ పార్టీకి నోటా కంటే ఒక్క ఓటు కూడా ఎక్కువ రాదని ఈ విషయాన్ని నోట్ చేసుకోవాలంటూ సూటిగా చెప్పారు. వైఎస్ వివేకా హత్య కేసు విషయంలోనూ చంద్రబాబు మాటలు నమ్మి చెల్లెల్లు రాజకీయం చేస్తున్నారని 2019 ఎన్నికల్లో వీళ్లు అవినాష్ తరపున ప్రచారం చేశారని 2024 వచ్చే సరికే ఏమైందని ప్రశ్నించారు.ఈ ఎన్నికల్లో బీజేపీ టీడీపీతో కలిసి వెళ్లడంపై జగన్ ఎలాంటి ప్రతికూల వ్యాఖ్యలు చేయలేదు. ఓ రాజకీయ పార్టీగా అది వాళ్లిష్టం అని తమను మాత్రం పొత్తులోకి రావాలని బీజేపీ కోరలేదన్నారు. వ్యక్తిగతంగా తాను రాహుల్ గాంధీ కన్నా, మోదీ వైపే మొగ్గు చూపుతానని రాహుల్ తన పట్ల వ్యవహరించిన తీరుకు తాను ఆయన కన్నా ఏ నాయకుడినైనా ఉన్నతంగానే భావిస్తా అన్నారు.

# ఏపీ డీజీపీపై బదిలీ వేటు

ఎన్నికల సమయంలో ఎలక్షన్ కమిషన్ సంచలన నిర్ణయం తీసుకుంది. ఏపీ డీజీపీపై రాజేంద్రనాథ్ రెడ్డిపై బదిలీ వేటు వేసింది. ఆయన్ను విధుల నుంచి వెంటనే రిలీవ్ కావాలని ఆదేశించింది. అలాగే ముగ్గురు పేర్లతో కూడిన ప్యానల్‌ను సోమవారం ఉదయం 11 గంటలలోగా పంపించాలని ఏపీ సీఎస్‌కు సూచించింది. అధికార పార్టీకి అనుకూలంగా వ్యవహరిస్తున్నారని ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చినప్పటి నుంచి ప్రతిపక్షాలు పదే పదే ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేస్తున్నాయి. పక్షపాత ధోరణితో వ్యవహరిస్తున్నారని సీఎస్ జవహర్‌రెడ్డితో పాటు డీజీపీ రాజేంద్రనాథ్ రెడ్డిపై రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేశ్‌కుమార్ మీనాతో పాటు కేంద్ర ఎన్నికల సంఘానికి కూడా ఫిర్యాదు చేశాయి. గతంలో అధికార పార్టీకి అనుకూలంగా వ్యవహరిచారనే దానిపై పలు ఆధారాలు కూడా అందజేసినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో ఐదు రోజుల క్రితం డీజీపీపై టీడీపీ ఇచ్చిన ఫిర్యాదు మేరకు నివేదికను రాష్ట్ర ఎన్నికల అధికారులు తెప్పించుకున్నారు. దాన్ని కేంద్ర ఎన్నికల అధికారులకు పంపించారు. దీంతో రాజేంద్రనాథ్ రెడ్డిపై సీఈసీ తక్షణమే బదిలీ వేటు వేసింది. ఆయనకు ఎన్నికలకు సంబంధించి ఎటువంటి బాధ్యతలు అప్పగించకూడదని ఆదేశించింది. దీంతో పాటు ఆయన కిందిస్థాయి అధికారికి ఇన్‌ఛార్జి బాధ్యతలు అప్పగించాలని పేర్కొంది. ఈ మేరకు సీఎస్ జవహర్‌రెడ్డి లేఖ పంపించింది. సోమవారం ఉదయం 11 గంటలలోగా ముగ్గురు డీజీ ర్యాంకు అధికారుల జాబితా పంపాలని ఆదేశించింది. కేవీ రాజేంద్రనాథ్ రెడ్డి అసలు పేరు కసిరెడ్డి వెంకట రాజేంద్రనాథ్ రెడ్డి. ఆయన 1992 బ్యాచ్‌కు చెందిన ఐపీఎస్ అధికారి. 1994లో నిజామాబాద్ జిల్లా బోధన్‌లో ఏఎస్పీగా మొదటిసారి పోస్టింగ్ అందుకున్నారు.

## తేజస్వీ యాదవ్‌కు బదులు.. బీజేపీ నేత తేజస్వి సూర్యను లక్ష్యంగా చేసుకున్న కంగనా రనౌత్



సిమ్లా: నటి నుంచి రాజకీయ నాయకురాలిగా మారిన కంగనా రనౌత్ ఎన్నికల ప్రచారంలో ప్రతిపక్ష నాయకుడు తేజస్వీ యాదవ్‌ను లక్ష్యంగా చేసుకోవాలని భావించారు. అయితే కర్ణాటకకు చెందిన బీజేపీ ఎంపీ తేజస్వి సూర్యపై మాటల దాడి చేశారు. వారిద్దరి తొలి పేరు తేజస్వీగా ఉండటంతో ఆమె పొరపాటున సొంత పార్టీ నేతను విమర్శించారు. హిమాచల్ ప్రదేశ్‌లోని మండి పార్లమెంటరీ నియోజకవర్గం నుంచి బీజేపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కంగనా రనౌత్, శనివారం సుందర్‌నగర్ ప్రాంతంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బహిరంగ సభలో ఆమె మాట్లాడారు. ప్రతిపక్ష పార్టీలైన కాంగ్రెస్, ఆర్జేడీపై విమర్శలు గుప్పించారు. 'చెడిపోయిన 'షెహజాదా'ల (యువరాజుల) పార్టీ ఉంది. ఎక్కడికి వెళ్లాలో వారికే తెలియదు. చంద్రుడిపై బంగాళదుంపలు పండించాలనుకుంటున్న రాహుల్ గాంధీ అయినా, గూండాయిజం చేసి చేపలు తినే తేజస్వి సూర్య అయినా' అని ఆమె అన్నారు. కాగా, కంగనా రనౌత్ మాట్లాడిన ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. దీంతో ఆర్జేడీ నేత తేజస్వీ యాదవ్ దీనిపై స్పందించారు. ఈ వీడియో క్లిప్‌ను ఎక్స్‌లో ఆయన షేర్ చేశారు. ఈ మేడమ్ ఎవరు? అని అందులో ప్రశ్నించారు.

# అన్ని వర్గాల ప్రజల మద్దతు బీఆర్ఎస్ పార్టీకే

: పద్మారావు గౌడ్



హైదరాబాద్ : అన్ని వర్గాల ప్రజల మద్దతు బీఆర్ఎస్ పార్టీకే ఉందని సికింద్రాబాద్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి పద్మారావు గౌడ్ అన్నారు. ఆదివారం ఆయన సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్‌తో కలిసి పద్మారావు నగర్‌లో బీఆర్ఎస్ పార్టీ కార్యాల యాన్నిప్రారంభించారు. ముందుగా స్థానిక అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పద్మారావు గౌడ్ మాట్లాడుతూ.. సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో ఎక్కడికి వెళ్లినా ప్రచారంలో ప్రజలు ఘన స్వాగతం పలుకుతూ తమ ప్రేమాభిమానాలను చాటుతున్నారని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ విజయం సాధించడం ఖాయమన్నారు. తన గెలుపు కోసం తీవ్రమైన ఎండలను సైతం లెక్క చేయకుండా ఇంటింటికి తిరుగుతూ విస్తృత ప్రచారం నిర్వహిస్తున్న కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బన్సీలాల్ పేట కార్పొరేటర్ కుర్మ హేమలత లక్ష్మీపతి, డివిజన్బీ బీఆర్ఎస్ అధ్యక్షుడు వెంకటేషన్ రాజు, పద్మారావు నగర్ ఇన్‌చార్జి గుర్రం పవన్ కుమార్ గౌడ్, నాయకులు ఏసూరి మహేష్, శ్రీకాంత్ రెడ్డి, పుష్యంత్ రెడ్డి, రమణ, ముక్కా శ్రీనివాస్, అమృత, అనిత, కౌసల్య, దుర్గ తదితరులు పాల్గొన్నారు.

## పాక్ ఆక్రమిత కశ్మీర్‌పై

# ఫరూక్ అబ్దుల్లా సంచలన వ్యాఖ్యలు




పాక్ ఆక్రమిత కశ్మీర్ గురించి రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ చేసిన ప్రకటనపై నేషనల్ కాన్ఫరెన్స్ చీఫ్, జమ్ము కశ్మీర్ మాజీ సీఎం ఫరూక్ అబ్దుల్లా స్పందించారు. పీఓకేను భారత్‌లో విలీనం చేస్తామని రాజ్‌నాథ్ సింగ్ ప్రకటనను ఫరూక్ అబ్దుల్లా ప్రస్తావిస్తూ రక్షణ మంత్రి ఇలా చెబితే ఇక ముందుకెళ్లడమే..వారిని ఆపడానికి మనం ఎవరని వ్యాఖ్యానించారు. అయితే పాకిస్తాన్ కూడా గాజులు తొడుక్కుని కూర్చోలేదని గుర్తుంచుకోవాలి, పాక్ వద్ద అణు బాంబు ఉంది, దురదృష్టవశాత్తూ ఆ అణుబాంబు మనపై పడుతుందని పేర్కొన్నారు. ఇక అమర్‌నాథ్ యాత్ర ముగిసిన అనంతరం జమ్ము కశ్మీర్‌లో ఎన్నికలు జరుగుతాయని అన్నారు. ఈ విషయంలో తన మాటలను గుర్తుపెట్టుకోవాలని అన్నారు. ఎన్నికల కోసం తాము సిద్ధంగా ఉన్నామని, కానీ వారు మాత్రం సిద్ధంగా లేరని వ్యాఖ్యానించారు.

## స్కూల్‌లో ఏసీ సౌకర్యం ఖర్చులు పేరెంట్స్ భరించాలి: హైకోర్టు



న్యూఢిల్లీ: స్కూల్లో ఎయిర్ కండిషనింగ్ (ఏసీ) సౌకర్యం ఖర్చులను విద్యార్థుల తల్లిదండ్రులు భరించాలని ఢిల్లీ హైకోర్టు తెలిపింది. దీని కోసం ప్రైవేట్ స్కూల్ అదనంగా ఛార్జీలు వసూలు చేస్తున్నదని ఆరోపిస్తూ దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని (పిల్) కోర్టు తిరస్కరించింది. ఒక ప్రైవేట్ స్కూల్‌లో 9వ తరగతి చదువుతున్న విద్యార్థికి క్లాస్‌లో ఎయిర్ కండిషనింగ్ సౌకర్యం కోసం నెలకు రూ.2000 వసూలు చేస్తున్నారు. ఆ విద్యార్థి తండ్రి దీనిపై హైకోర్టును ఆశ్రయించాడు. విద్యార్థులకు ఏసీ సౌకర్యం కల్పించాల్సిన బాధ్యత స్కూల్ యాజమాన్యంపై ఉందని, వారి సొంత నిధుల నుంచి ఈ సౌకర్యం కల్పించాలంటూ పిల్ దాఖలు చేశాడు.కాగా, ఢిల్లీ హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి మన్మోహన్ నేతృత్వంలోని ధర్మాసనం ఈ పిల్‌పై విచారణ జరిపింది. విద్యార్థులకు తరగతి గదుల్లో ఎయిర్ కండిషనింగ్ సౌకర్యం కల్పించడం వంటి ఆర్థిక భారాన్ని కేవలం స్కూల్ యాజమాన్యమే భరించాల్సిన అవసరం లేదని పేర్కొంది. ల్యాబ్ వంటి ఇతర ఛార్జీలతో ఇది సమానమని, తల్లిదండ్రులే చెల్లించాలని తేల్చి చెప్పింది. స్కూల్‌ను ఎంపిక చేసుకునేటప్పుడు విద్యార్థులకు కల్పించే సౌకర్యాలు, ఇతర ఖర్చుల గురించి పేరెంట్స్ ముందస్తుగా తెలుసుకోవాలని సూచిస్తూ ఆ పిల్‌ను కొట్టివేసింది.

# అదే చివరి సినిమా అనుకున్నా!

టాలీవుడ్‌లో చిరంజీవి, బాలకృష్ణ, నాగార్జున, మహేష్‌బాబు సరసన హీరోయిన్‌గా నటించింది సోనాలి బింద్రే. బాలీవుడ్‌లోనూ స్టార్ హీరోయిన్‌గా వెలుగొందింది. క్యాన్సర్ బారినపడి కొన్నాళ్లు ఇండస్ట్రీకి దూరమైంది. ప్రస్తుతం 'ద బ్రోకెన్ న్యూస్2' సిరీస్‌తో ప్రేక్షకులను అలరించడానికి సిద్ధమైంది. ఇండస్ట్రీలోకి వచ్చిన కొత్తలో ఎదురైన అనుభవాలను తాజాగా బయటపెట్టింది ఈ బ్యూటీ. 'నేను ఇండస్ట్రీలోకి వచ్చిన కొత్తలో హీరోయిన్లు కాస్త బొద్దుగా ఉండేవారు. నిర్మాతలు అందరూ నన్ను కాస్త లావవ్వమని చెప్పేవారు. ఇలా ఉంటే అవకాశాలు దక్కవని భయపెట్టేవారు. సన్నగా ఉన్నానని హేళన చేసేవారు. నా నల్లటి జుట్టుపై కూడా విమర్శలు వచ్చేవి. అయినా, నేనెప్పుడూ కంగారుపడలేదు. నాకు వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ ముందుకు నడిచాను. డ్యాన్స్ రాకపోతే ఇండస్ట్రీలో మనుగడ ఉండదని చాలా మంది అనుకుంటారు. సినిమాల్లోకి వచ్చేప్పటికి నాకు డ్యాన్స్ రాదు. ఆ కారణంగా డ్యాన్స్ మాస్టర్లు తిట్టేవారు. ఖాళీ సమయం దొరికితే డ్యాన్స్ ప్రాక్టీస్ చేసేదాన్ని. క్లాసికల్ డైరెక్టర్ మణిరత్నం తెరకెక్కించిన బొంబాయి సినిమాలో 'హమ్మ%ా% హమ్మ' పాట చేసే అవకాశం దక్కింది. అప్పటివరకు నేను చేసినవి కేవలం ఐదు సినిమాలు మాత్రమే. రాజు సుందరం మాస్టర్ కొరియోగ్రాఫర్. ఎలాగైనా ఆ పాటలో బాగా డ్యాన్స్ చేయాలని డిసైడ్ అయ్యాను. లేదంటే అదే చివరి సినిమా అనుకున్నా! 'హమ్మ.. హమ్మ' పాటతో ఊహించనంత గుర్తింపు వచ్చింది. సెకండ్ ఇన్నింగ్స్‌లో మహిళా ప్రాధాన్యం ఉన్న కథలు వస్తున్నాయి. 'ద బ్రోకెన్ న్యూస్ 2'లో నా పాత్ర అందరికీ నచ్చుతుంది' అని చెప్పుకొచ్చింది సోనాలి బింద్రే.



## రెడ్ కలర్ లెహంగాలో మెరిసిపోతున్న
# మృణాల్ ఠాకూర్

టాలీవుడ్‌తో పాటు ఇండియన్ ఫిలిం ఇండస్ట్రీలో ఇప్పుడు ఏ నోట విన్నా ఎక్కువగా వినిపిస్తున్న పేరు మృణాళ్ ఠాకూర్ లవ్ సోనియా సినిమాతో అందరి దృష్టిని ఆకర్షించిన ఈ భామ సీతారామం సినిమాతో తెలుగుతోపాటు ఇండియావైడ్‌గా సూపర్ ఫ్యాన్ ఫాలోయింగ్ సంపాదించుకుంది. 2023లో నానితో కలిసి హాయ్ నాన్న సినిమాలో నటించి సూపర్ హిట్‌ను ఖాతాలో వేసుకుంది. అయితే రీసెంట్‌గా ముంబైలో జరిగిన ఓ ఫ్యాషన్ ఈవెంట్‌లో మృణాళ్ ఠాకూర్ తన అందంతో అందరిని కట్టిపడేసింది. రెడ్ కలర్ లెహంగా డ్రెస్‌లో ఫ్యాషన్ ఈవెంట్‌లో మృణాళ్ ఠాకూర్ స్పెషల్ అట్రాక్షన్‌గా నిలిచింది. ఇక మృణాళ్ వేసుకున్న ఈ స్టైలిష్ అవుట్‌ఫిట్ రూపొందించేందుకు డిజైనర్‌కు 1400 గంటల సమయం పట్టిందని తెలిపింది.



## శూర్పణఖ పాత్రకైనా రెడీ అంటున్న లారా దత్తా

భారీ ప్రాజెక్టులు, ప్రతిష్ఠాత్మక చిత్రాలలో భాగం కావాలని నటీనటులు కోరుకుంటారు. ప్రస్తుతం బాలీవుడ్‌లో 'రామాయణ్' సినిమా హాట్ టాపిక్‌గా మారింది. భారీ బడ్జెట్, భారీ తారాగణంతో తెరకెక్కనున్న ఈ సినిమాలో నటిస్తున్న వారి గురించి రోజుకో వార్త బయటికి వస్తున్నది. ఈ క్రమంలో 2000 సంవత్సరంలో మిస్ యూనివర్స్ కిరీటాన్ని సొంతం చేసుకున్న లారా దత్తా ఈ సినిమాలో కీలకపాత్రలో నటిస్తున్నట్టు వార్తలు హల్‌చల్ చేస్తున్నాయి. ఈ వార్తలపై.. "రామాయణ్' లాంటి సినిమాలో భాగం కావాలని ఎవరైనా కోరుకుంటారు. అయితే, ఇందులో నటించాలని ఇప్పటివరకు నన్ను ఎవరూ సంప్రదించలేదు. అవకాశం వస్తే తప్పకుండా చేస్తాను. రామాయణ్‌లో కైకేయి పాత్ర నేను చేస్తున్నట్టు వార్తలు వస్తున్నాయి. ఈ సినిమాలో నటించే అవకాశం వస్తే శూర్పణఖ, మండోదరి పాత్రలు చేయడానికైనా రెడీ. ఈ మూడు క్యారెక్టర్లలో దేనికైనా నేను న్యాయం చేస్తాను' అని చెప్పింది లారా దత్తా.



# దక్షిణాది చిత్రాలకూ ఓకే

కెరీర్ ప్రారంభంలో గ్లామర్ పాత్రలు చేస్తూ యువతను ఉర్రూతలూగించిన తాప్సీ పన్ను.. ప్రస్తుతం డిఫరెంట్ రోల్స్‌తో దూసుకుపోతున్నది. బాలీవుడ్ బడా స్టార్లతోనూ స్క్రీన్ షేర్ చేసుకుంటున్నది. కొన్ని నెలల కిందట షారుఖ్ ఖాన్, తాప్సి నటించిన 'డంకీ' బాక్సాఫీస్ దగ్గర అనుకున్నంత సక్సెస్ కాలేదు. అయినా, ఆ సినిమాలో తాప్సి నటనకు మంచి మార్కులే పడ్డాయి. ప్రస్తుతం 'ఓ లడ్‌కీ హై కహా', 'ఫిర్ ఆయీ హసీన్ దిల్‌రుబా', 'ఖేల్ ఖేల్ మే'.. సినిమాల్లో నటిస్తున్నది. బాలీవుడ్‌లో వరుస సినిమాలు చేస్తూ బిజీగా ఉన్న తాప్సి.. మంచి అవకాశాలు వస్తే దక్షిణాది చిత్రాల్లోనూ నటించడానికి తాను సిద్ధంగా ఉన్నానని ఆసక్తికరమైన కామెంట్స్ చేసింది. 'ఇండస్ట్రీలోకి అడుగుపెట్టి 14 ఏండ్లు దాటాయి. ప్రతి పాత్రనూ సవాలుగా తీసుకున్నాను. చాలెంజింగ్ క్యారెక్టర్లు చేయాలని కోరుకుంటున్నా. ఈ స్థాయికి చేరుకోవడానికి ఎంతో కష్టపడ్డాను. ఒక్కో అడుగు ముందుకు వేస్తూ ఇక్కడివరకు వచ్చాను. నా శ్రమకు తగిన ఫలితం దక్కిందని అనుకుంటున్నాను. అందుకే నేను సాధించిన దానికి సంతోషంగా ఉన్నాను' అని చెప్పుకొచ్చింది తాప్సి.

# ఈ స్నేహం.. అగ్నిలాగ స్వచ్ఛమైనది!

సాధారణంగా మంచి సినిమాలు మనసుకు నచ్చుతాయి. పదేపదే చూడాలనిపిస్తాయి. అదేపనిగా గుర్తొస్తాయి. కొన్ని చిత్రాలు మాత్రం వెంటాడుతాయి. గుండెను పిండేస్తాయి. కానీ, ఎంతగా వెంటాడితే మనసుకు అంత ప్రశాంతతనిస్తాయి. గుండెను పిండేకొద్దీ భావోద్వేగాలు పండిస్తుంటాయి. 'మంజుమ్మల్ బాయ్స్' సినిమా అచ్చంగా అలాంటిదే! మలయాళ చిత్రం తెలుగులో విడుదలై నెల కావొస్తున్నా ఇంకా పచ్చిగా పదిమందిలో నానుతున్నది. సర్వైవల్ థ్రిల్లర్స్‌కు కొత్త భాష్యం చెప్పిన 'మంజుమ్మల్ బాయ్స్'కు టీకా తాత్పర్యం..'కమ్మనీ ఈ ప్రేమ లేఖనే రాసింది హృదయమే.. ప్రియతమా నీవచట కుశలమా.. నేనిచట కుశలమే ' ఎవరి ఫోన్ స్టేటస్ చూసినా ఈ పాటే! కానీ, దృశ్యాలు మాత్రం వేరు! తాజా స్టేటస్‌లలో 'గుణ' అమాయకత్వం కనిపించలేదు. ఉమాదేవి బేలతనమూ కనిపించలేదు. ఓ భయంకరమైన దృశ్యం.. భావోద్వేగాల భారాన్ని రెట్టింపు చేసేలా చీకటి గుహలు. ఆ సొరికెల్లో అశ్రుధారలు. ప్రతిధ్వనించేలా ఆక్రందనలు! ఎందుకంత ఆవేదన? ఎవరి కోసమా నిరీక్షణ?'మనుషులు అర్థం చేసుకునేందుకు ఇది మామూలు ప్రేమ కాదు.. అగ్నిలాగ స్వచ్ఛమైది..' గుణ సినిమా పాటలో మాటలు ఇవి. 'మంజుమ్మల్ బాయ్స్' చూశాక ప్రేమొక్కటే కాదు స్నేహం కూడా అగ్నిలాగ స్వచ్ఛమైనది అనకుండా ఉండలేం. కేరళలోని కొచ్చిన్ సమీపంలో ఉంటుంది మంజుమ్మల్ గ్రామం. అక్కడి జనాభాలో మగాళ్ల సంఖ్య ఎక్కువ. పురుష పుంగవులంతా 'మంజుమ్మల్ బాయ్స్' పేరిట ఓ క్లబ్ పెట్టుకుంటారు. అందులో ఓ యాభై మంది సభ్యులుంటారు. నూనూగు మీసాల వాడూ సభ్యుడే, జుట్టు నెరిసిన వాడూ జట్టుగాడే! కాలక్షేపానికి క్యారమ్స్ ఆడుకుంటారు. కులాసాగా 'మధు'రోక్తులు విసురుకుంటారు. అందులో కొందరికి ఓ సాహస యాత్రకు పూనుకోవాలనే సంకల్పం కలుగుతుంది. చర్చోపచర్చల తర్వాత అందరూ కలిసి కొడైకెనాల్ విహారానికి హుషారుగా బయల్దేరుతారు. ఈడూజోడూ కుదరకపోయినా.. మాటామంతీ తేడాగా ఉన్నా.. అందరి మధ్య ఉన్న బలమైన బంధం స్నేహం. జాలీగా సాగుతున్న జర్నీలో 'గుణ' సినిమా పాట అందరినీ కట్టిపడేస్తుంది. అది వింటున్నప్పుడు ఆ స్నేహితులే కాదు, సినిమా చూస్తున్న ప్రేక్షకులూ పెద్దగా ఎమోషన్ కాకపోవచ్చు. కానీ, 'గుణ'ను ప్రేమించి పదే పదే చూసిన గుణవంతుల మనసులో ఏదో అలజడి రేగక మానదు. ఎందుకో ట్విస్ట్‌మాక్స్‌లో చెప్పుకొందాం %మిత్రులంతా కొడైకెనాల్ చేరుకుంటారు. కొండెంగల్లా చెట్లెక్కి ఫొటోలు దిగుతారు. కోతుల్లా గుట్టల్లో షికార్లు కొడతారు. ఆ సంతోషాన్ని వెంట పెట్టుకొని తిరుగు ప్రయాణం అవ్వొచ్చుగా! ముందురోజు రాత్రంతా వారితోపాటు ట్రావెల్ చేసిన 'గుణ' పాట అలా ఊరికే రానిస్తే.. కథలో రాణింపు ఏముంటుంది? ఆ సినిమా షూటింగ్ చేసిన 'గుణ కేవ్స్' ఇక్కడే ఉంటాయనీ, అవి చూడకుండా తిరిగి వెళ్తే మన విహారానికి విలువే ఉండదని ఓ స్నేహితుడు పలుకుతాడు. 2006 ప్రాంతంలో పాతికేండ్ల వయసున్న కుర్రాళ్లు కమల్ వీరాభిమానులు కాకుండా ఎలా ఉండగలరు! చలో గుణ కేవ్స్ అని కట్టకట్టుకొని బయల్దేరుతారు. అందరూ దగ్గర దగ్గరగా ఉండి.. దూరం నుంచి ఆ గుహలు చూసొస్తే పోయేదిగా! ఆ గుహల్లోకి దూరాలని దురాలోచన కలుగుతుంది. 'ప్రమాదం' అనిహెచ్చరికలున్నా దూరాలోచన లేకుండా గుహలోకి దారితీస్తారంతా. అప్పుడు వారి 'ఊహలన్ని పాటలే కనుల తోటలో..'! ఆ ఉత్సాహంలోనే ఓ ఉత్పాతం. మిత్ర బృందంలో సుభాష్ ప్రమాదవశాత్తు ఓ కన్నంలో పడిపోతాడు. అది ఎంత లోతుందీ తెలియదు. పడిన వాడు ఏమయ్యాడో అంచనాకు అందదు. పైనున్న స్నేహితులు గొంతు చించుకునా సుభాష్ ఉలకడు, పలకడు. స్థానికులు వస్తారు, పోలీసులు వస్తారు, రెస్క్యూ టీమ్ రంగంలోకి దిగుతుంది. వచ్చినవారు వచ్చినట్టే చేతులెత్తేస్తారు. ఈ 'డెత్ కిచెన్' గుహలో పడిపోయినవాడు బతకడని తేల్చేస్తారు. తనను కాపాడుకోకుండా కదలం అంటారు మిత్రులు. వారి నమ్మకానికి కొమ్ముకాసేలా సుభాష్ మూలుగు! అందరిలో మళ్లీ ఉత్సాహం. సినిమా చూస్తున్న ప్రేక్షకులకు ఉద్వేగం. రెస్క్యూ ఆపరేషన్‌లో మరో స్నేహితుడు కుట్టన్ పాల్గొంటాడు. వందల అడుగుల లోతున్న సొరికెలోకి దిగి స్నేహితుణ్ని రక్షిస్తాడు. కథ సుఖాంతం!! 2006లో జరిగిన యథార్థ ఘటన సినిమాగా సంచలన విజయం నమోదు చేసుకుంది. చివరిగా.. గుణ ట్విస్ట్‌మాక్స్‌లో హీరో కథానాయికను 'ఉమాదేవిగా శివుని అర్ధభాగమై నాలోన నిలువుమా..' అన్న చందాన ఆలింగనం చేసుకొని అదే గుహలో అంతెత్తు నుంచి అగాథంలోకి దూకుతాడు. 'మంజుమ్మల్ బాయ్స్' సుఖాంతమే! కానీ, ఈ సినిమాలో పండిన భావోద్వేగాలు 'గుణ'ను గుర్తు చేసుకునేలా చేశాయి. చల్లంగ మానిపోయిన గుండెలోని గాయాన్ని మళ్లీ తట్టి లేపాయి. అందుకే, 'ప్రియతమా..' వాట్సాప్ స్టేటస్‌గా మార్మోగుతున్నది. ఇన్‌స్టా రీల్స్‌లో రోల్ అవుతున్నది.



# లంచాలతో ఆగని అక్రమ నిర్మాణాలు

- పట్టించుకోని టౌన్ ప్లానింగ్ అధికారులు
- అనుమతులు లేకుండా అదనపు అంతస్థులు
- ప్రభుత్వ ఆదేశాలు బేఖాతర్ నిద్రమత్తులో అధికారులు
- ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసిన ఫలితం శూన్యం
- ట్విట్టర్ లో ట్వీట్ చేసిన స్పందించని జోనల్ కమిషనర్, జిహెచ్ఎంసి కమిషనర్

**సీతాఫలమండి (ప్రశ్న న్యూస్)** సికింద్రాబాద్ సర్కిల్ పరిధిలో సీతాఫలామండి డివిజన్లో మధుర నగర్ పరిధిలో అనుమతులు లేకుండా అక్రమ నిర్మాణాలు మాత్రం ఆగడం లేదు. సందట్లో సడే మీయలాగా టౌన్ ప్లానింగ్ అధికారులు, ఇబ్బంది వ్యవహరిస్తున్న తీరును ప్రజల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సర్కిల్ పరిధిలో అక్రమ నిర్మాణాలు పుట్టగొడుగుల్లా వెలుస్తున్నాయి. పైరవీకారుల అండదండలతో అనుమతులు లేకుండానే దర్జాగా భవనాలు నిర్మిస్తున్నారు. సికింద్రాబాద్ సర్కిల్ పరిధిలో సీతాఫలమండి డివిజన్లో మధుర నగర్ పరిధిలో అక్రమ నిర్మాణాలు యథేచ్ఛగా జరుగుతున్నా టౌన్ ప్లానింగ్ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని స్థానికుల నుండి ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. రోడ్లను కబ్జా చేసి ఇంటి నిర్మాణాలు చేపడుతున్నా ఎవరూ పట్టించుకోవడం లేదని విమర్శలు వస్తున్నాయి. కూల్చి వేసిన మూడు రోజుల్లోనే తిరిగి నిర్మాణాలు చేయడం జరుగుతుందంటే అధికారులకు ఎంత భారీ స్థాయిలో లంచాలు అందుతున్నాయో ఉన్నత అధికారులకే తెలియాలి. మరికొందరు ఎలాంటి అనుమతులు లేకుండా బహుళ అంతస్థులు నిర్మాణం చేపడుతూ ప్రభుత్వ నిబంధనలకు తూట్లు పొడుస్తున్నా టౌన్ ప్లానింగ్ అధికారులు అటువైపు కన్నెత్తి కూడా చూడటం లేదు.ప్రభుత్వం అనుమతి లేకుంటే అక్రమ కట్టడాలను నిర్మిస్తే చర్యలు తీసుకోవాలని సూచించినా అధికారులు మాత్రం నిద్రమత్తు వదలడం లేదు. అక్రమ కట్టడాలపై మున్సిపల్ కమిషనర్లు, టౌన్ ప్లానింగ్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ప్రజల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సికింద్రాబాద్ సర్కిల్ పరిధిలో సీతాఫలం అండి బోధన నగర్ తార్నాక మెట్టుగూడ అడ్డగుట్ట డివిజన్లో అక్రమ కట్టడాలు అధికారులు క్షేత్రస్థాయిలో తిరిగి అక్రమ కట్టడాలను గుర్తించాల్సింది పోయి కార్యాలయాలలో కుర్చీలకే పరిమితం అవుతున్నారు. ఇదే

## అక్రమాలకు అధికారుల వత్తాసు

సికింద్రాబాద్ సర్కిల్ పరిధిలో సీతాఫలామండి డివిజన్ పరిధిలో మున్సిపల్ అధికారులు,టౌన్ ప్లానింగ్ విభాగం పనితీరుపై ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. టౌన్ ప్లానింగ్ అధికారులు ఆడింది ఆట.. పాడింది పాటగా తయారైంది. వీరికి కొందరు పైరవీకారులు వత్తాసు పలుకుతున్నారు. "మొదలు నిర్మాణం చేయండి.. ఆ తర్వాత మొత్తం మేము చూసుకుంటామంటూ అక్రమ నిర్మాణదారులకు భరోసా ఇస్తున్నారు. పలువురు ఇళ్ల నిర్మాణానికి అనుమతులు తీసుకోవడం లేదని దానితో జిహెచ్ఎంసి ఆదాయానికి భారీగా గండి పడుతుందన్న ఆరోపణలు ప్రజల నుండి వినిపిస్తున్నాయి.

అతనుగా సిబ్బంది అందిన కాడికి దండుకోవడం అధికారులకు సమాచారం ఇవ్వకపోవడంతో అధికారులు బాధ్యత రాహిత్యంగా



వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. టౌన్ ప్లానింగ్ అధికారులు అక్రమంగా నిర్మిస్తున్న గృహ యాజమానుల నుంచి డబ్బులు వసూలు చేస్తూ అక్రమ కట్టడాల గురించి సమాచారం ఇవ్వడం లేదని తెలుస్తోంది. అక్రమ నిర్మాణాలు చేపడుతున్న అధికారులు అక్రమార్కులకు కొమ్ము కాస్తూ ప్రభుత్వాన్నిబంధనలను బేఖాతరు చేస్తూ విధులను దుర్వినియోగం చేస్తున్నారన్న ఆరోపణలు వస్తున్నాయి.

# మల్కాజిగిరి స్థానం గెలుపు కోసం బీఆర్ఎస్ కసరత్తు

- బిజెపి, కాంగ్రెస్ అభ్యర్థులను ఆర్థికంగా తట్టుకోలేకపోతున్నా రాగిడి లక్ష్మారెడ్డి
- ప్రచారంలో వెనుకంజలో ఆర్ ఎల్ ఆర్ - పార్టీకి సహకరించని ఎమ్మెల్యేలు, ముఖ్య నాయకులు
- పట్టుదలతో సీటు తెచ్చుకున్న గెలుపు కోసం అంతంత ప్రయత్నాలే

**మల్కాజిగిరి (ప్రశ్న న్యూస్)** ఒకప్పటి కాంగ్రెస్ నాయకుడు రేవంత్ రెడ్డికి అనుచరుడు ఇప్పుడు బీఆర్ఎస్ పార్టీ మల్కాజిగిరి నియోజకవర్గం అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డికి అన్ని పార్టీల నాయకులతో ప్రసంబంధాలు ఉండడం ఇక్కడ స్థానికుడు కావడం, ప్రజా సమస్యలు తెలిసిన వ్యక్తి ప్రజా సమస్యలను తీర్చడంలో ముందుండే నాయకుడు కావడంతో కలిసి వచ్చే అవకాశాలు మెండుగా ఉన్నాయి. మల్కాజిగిరి పార్లమెంటు నియోజకవర్గంలో ఏడు అసెంబ్లీ స్థానాల్లో బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు ఉండడం, మరి ముఖ్యంగా ఉప్పల్ నియోజకవర్గం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి రాగిడి లక్ష్మారెడ్డికి అధిష్టానంతో ఒప్పించి టికెట్ ఇప్పియడం, ఉప్పల్ నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే గా పోటీ చేయాలని రాగిడి లక్ష్మారెడ్డి ప్రయత్నించి చివరికి టికెట్ అతనికి రాకపోవడంతో కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి రేవంత్ రెడ్డిని విమర్శించి బీఆర్ఎస్ పార్టీలో చేరి మల్కాజిగిరి పార్లమెంట్ టికెట్ తెచ్చుకోవడంలో లక్ష్మారెడ్డికి సాటి లేరని, మధురా చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఉప్పల్ నియోజకవర్గ ప్రజలకు ఎన్నో సేవా కార్యక్రమాలు చేసిన ఘనత రాగిడి కి దక్కుతుంది. ఎక్కడ ఎవరితో విభేదాలు లేకపోవడం, తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించి ప్రజా సమస్యలను తీర్చడంలో ముందుండే నాయకుడు రాగిడి లక్ష్మారెడ్డికి బీఆర్ఎస్ పార్టీ అధిష్టానం కూడా ఆలోచించి టిక్కెట్ ఇవ్వడం వెనకాల సర్వేలు నిర్వహించి రాగిడికి టికెట్ ఇవ్వడం జరిగిందని, మల్కాజిగిరి పార్లమెంటులో స్థానంలో కాంగ్రెస్ బిజెపి పార్టీ అభ్యర్థులు స్థానికులు కాకపోవడంతో ప్రజా సమస్యలపై అవగాహన లేకపోవడం, రాగిడి లక్ష్మారెడ్డి స్థానికుడు కావడంతో ఎక్కడ కూడా ఇతనికి విమర్శలు లేకపోవడం, మరి ముఖ్యంగా మల్కాజిగిరి పార్లమెంటు స్థానంలో ఏడుగురు బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు ఉండడం, కానీ ప్రచారంలో మాత్రం రాగిడి లక్ష్మారెడ్డి వెనక ఉన్నాడని విమర్శలు ఉన్నాయి. ప్రచారంలో రాగిడి లక్ష్మారెడ్డి కి కొంతమంది ఎమ్మెల్యేలు సహకరించకపోవడం, కాంగ్రెస్, బిజెపి పార్టీ అభ్యర్థుల కంటే కూడా ఆర్థికంగా లేకపోవడం, ఖర్చులకు వనకార్యడం జరుగుతుందని పార్టీ కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పార్టీ కార్యకర్తలు, నాయకులు పార్టీకి దూరంగా ఉంటూ ప్రచారంలో పాల్గొనకపోవడం, బీఆర్ఎస్ పార్టీ అధికారంలో లేకపోవడం, ఉప్పల్ నియోజకవర్గంలో రాగిడి లక్ష్మారెడ్డికి ప్రజలతో సంబంధాలు ఉండడం చూస్తుంటే ఈ ఎన్నికల్లో మూడు రాజకీయ పార్టీల నాయకులకు గెలుపు ఓటములు తప్పవని ప్రజా సమస్యలను ప్రశ్నించే నాయకుడిని ఇక్కడి నుంచి పార్లమెంటుకు గెలిపించి పంపిస్తామని ప్రజలు చర్చించుకోవడం చూస్తుంటే మల్కాజ్గిరి పార్లమెంటు నియోజకవర్గం ప్రజల్లో మార్పు మొదలైందని ఈ పార్లమెంట్ ఎన్నికల్లో మల్కాజిగిరి ప్రజలు ఏ పార్టీ జెండాను మల్కాజిగిరి గడ్డపై ఎగరవేస్తారో వేచి చూడాలి.



# భగవంతుడి సాక్షిగా రిజర్వేషన్లను రద్దు చేసే ప్రసక్తే లేదు

**కరీంనగర్ (ప్రశ్న న్యూస్)** "రిజర్వేషన్ల రద్దుపై విష ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ నేతలకు సవాల్ చేస్తున్నా "మేం ఎట్టి పరిస్థితుల్లోనూ ఎస్సీ,ఎస్టీ, బీసీ, ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లను రద్దు చేయబోమని భగవంతుడి సాక్షిగా ప్రమాణం చేస్తున్న. ఇక్కడున్న ప్రజలంతా దేవుడిమీద ప్రమాణం చేసి రిజర్వేషన్లు రద్దు కావని చెబుతున్నారు. మరి ముస్లిం రిజర్వేషన్లను రద్దు చేస్తామని భగవంతుడి మీద ప్రమాణం చేసే దమ్ముందా కాంగ్రెస్ నేతలకు" అంటూ బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ ప్రశ్నించారు.




## దేవుడి సాక్షిగా ప్రమాణం చేసిన బండి సంజయ్

బీజేపీ అధికారంలోకి వస్తే ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లను రద్దు చేయబోమని చేతులు చాచి దేవుడి సాక్షిగా ప్రమాణం చేశారు. వంద రోజుల్లో 6 గ్యారంటీలను ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నిస్తుంటే ప్రజలకు గాడిద గుడ్డు చూపిస్తున్న కాంగ్రెస్ పార్టీకి ఎన్నికల తరువాత మిగిలేది గాడిద గుడ్డేనని ఎద్దేవా చేశారు. సీఎం రేవంత్ రెడ్డి పదేపదే గాడిద గుడ్డును చూపిస్తుంటే కాంగ్రెస్ పార్టీ గుర్తు హస్తం కాదేమోనని, గాడిద గుడ్డే ఆ పార్టీ గుర్తుగా మార్చుకున్నారేమోననే అనుమానం ప్రజల్లో నెలకొందన్నారు. ఎందుకంటే కాంగ్రెస్ హస్తం ప్రజల పాలిట భస్మారసుర హస్తంగా మారిందన్నారు. దేశ ప్రధానిని నిర్ణయించే పార్లమెంట్ ఎన్నికలివి. బీజేపీ ప్రధాని అభ్యర్థి మోదీ బరిలో ఉన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి ఎవరు? పోనీ కాంగ్రెస్ కూటమి ప్రధాని అభ్యర్థి ఎవరు? కెప్టెన్ లేకుండా క్రికెట్ మ్యాచ్ ఆడితే ఎట్లుంటది? కాంగ్రెస్ పరిస్థితి కూడా అట్లనే ఉంది అంటూ వ్యాఖ్యలు చేశారు సంజయ్.అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన 6 గ్యారంటీలను ఎందుకు? అమలు చేయడం లేదని నేను అడుగుతుంటే 'గాడిద గుడ్డు' చూపిస్తున్నడు. రేవంతన్న గాడిదగుడ్డు, గుండు సున్నాల మీద ఉన్న శ్రద్ధ 6 గ్యారంటీలపై ఎందుకు లేదు అని ప్రశ్నించారు.కాంగ్రెస్ నేతలు ఎన్నికల్లో తిరుగుతుంటే ప్రజలు 6 గ్యారంటీలను ఎందుకు అమలు చేయడం లేదని నిలదీస్తుంటే చర్చను దారి మళ్లించేందుకు గాడిద గుడ్డును తెరమీదకు తెస్తున్నారు అని అంటున్నారు.

## హామీలకు బదులు కాంగ్రెస్ గాడిద గుడ్డు

మహిళలకు నెలనెలా రూ.2500లు, తులం బంగారం, రైతు భరోసా కింద రైతులు, కౌలు రైతులకు ఎకరాకు రూ.15 వేలు చొప్పున ఇస్తామన్నారు. ఇచ్చారా? గాడిద గుడ్డు ఇచ్చారు. రైతుకూలీలకు రూ.12 వేలు ఇచ్చారా? వడ్లకు క్వింటాల్ కు రూ.500 బోనస్ ఇస్తామన్నారు. ఇల్లు లేనోళ్లకు జాగాతోపాటు రూ.5 లక్షలు ఇస్తామన్నారు. వృద్దులకు, వితంతవులకు రూ.4 వేలు, దివ్యాంగులకు రూ.6 వేలు ఇస్తామన్నారు. ఇచ్చారా? అడిగితే గాడిద గుడ్డు చూపిస్తున్నారు.రేవంతన్న తీరు చూస్తుంటే కాంగ్రెస్ గుర్తు గాడిద గుడ్డుగా మారిందా? కాంగ్రెస్ హస్తం గుర్తు ప్రజల నెత్తిన భస్మారసుర హస్తంగా మారిందని గాడిద గుడ్డుగా మార్చారా? అని ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీల రిజర్వేషన్లను తూ.చ తప్పకుండా అమలు చేయడమే కాకుండా ఉన్నత పదవుల్లో ఆయా వర్గాలకే ప్రాధాన్యతనిస్తున్న మోదీ రిజర్వేషన్లను రద్దు చేస్తారంటూ కాంగ్రెస్ నేతలు విష ప్రచారం చేస్తుండటం సిగ్గు చేటు అన్నారు. బీజేపీని ఓడించడం సాధ్యం కాదని తెలిసి ప్రజల్లో భయాందోళనలు సృష్టించడానికి కాంగ్రెస్ ఈ డ్రామాలాడుతోందని బండి సంజయ్ మండిపడ్డారు.

## నేను గుంటూరు కారం లాంటోడ్ని...

# నాతో పెట్టుకోవద్దు జగన్

- గుంటూరు జిల్లా పొన్నూరులో వారాహి విజయభేరి సభ
- జగన్ తనను నాన్ లోకల్ అంటుంటాడని పవన్ వెల్లడి
- ఎవరు ఎక్కడ పుట్టాలో ఎవరికి ఎరుక? అంటూ ఆగ్రహం
- ఒళ్లు దగ్గర పెట్టుకుని మాట్లాడు జగన్ అంటూ వార్నింగ్



**గుంటూరు (ప్రశ్న న్యూస్)** జనసేనాని పవన్ కల్యాణ్ గుంటూరు జిల్లా పొన్నూరులో నిర్వహించిన వారాహి విజయభేరి సభకు హాజరయ్యారు. తన తండ్రి ప్రభుత్వ ఉద్యోగి కావడం వల్ల రాష్ట్రంలో అనేక ప్రదేశాలతో తనకు అనుబంధం ఉందని పవన్ వెల్లడించారు. పల్నాడు, గోదావరి జిల్లాలు, నెల్లూరు, ప్రకాశం జిల్లాల్లో తన తండ్రి పనిచేశారని, దాంతో తమకు ఒక ఊరంటూ లేకుండా పోయిందని తెలిపారు. తెలిసో తెలియకుండానే అన్ని ఊర్లు పరిచయం ఉన్నాయని, చిన్నప్పుడు చీరాలలో ఉన్నప్పుడు పొన్నూరులోని ఆంజనేయస్వామి గుడికి వచ్చేవాళ్లమని, ఆంజనేయస్వామి తమ ఇంటిదైవం అని పవన్ కల్యాణ్ వెల్లడించారు. "జగన్ మాట్లాడితే నన్ను నాన్ లోకల్, నాన్ లోకల్ అంటుంటాడు. మొట్టమొదటిగా నాన్ లోకల్ అనే పదం నాకు నచ్చదు. ఎవరు ఎక్కడ పుట్టాలో ఎవరికి ఎరుక? జగన్ కు ఈ సందర్భంగా తెలియజేస్తున్నా నేను పుట్టింది బాపట్లలో. నువ్వు నాతో గొడవపెట్టుకుంటే ఎలా ఉంటుందంటే గుంటూరు కారం రాస్తే ఎలా ఉంటుందో అలా ఉంటుంది. గుంటూరు కారం చాలా ఘాటు జగన్, జాగ్రత్త ఒళ్లు దగ్గరపెట్టుకుని మాట్లాడు. నేను ఇవాళ పొన్నూరు వస్తున్నానని తెలిసి రాత్రికి రాత్రే హెలిప్యాడ్ తవ్వేశారు. హెలిప్యాడ్ తవ్వేయడం అంటే వైసీపీ నాయకులకు దానర్థం తెలుసా? అది ఉగ్రవాద చర్య. హెలికాప్టర్ ల్యాండ్ అవుతుందని తెలిసి కూడా కావాలని తవ్వేశారంటే అది ఉగ్రవాద చర్య కిందికే వస్తుంది. మీ మీద ఉగ్రవాద కేసులు పెడతాం జాగ్రత్త. కూటమి ప్రభుత్వం రాగానే శక్తిమంతమైన లా అండ్ ఆర్డర్ తీసుకువస్తాం. మీలాగా బలహీన లా అండ్ ఆర్డర్ కాదు, పిచ్చివేషాలు వేశారంటే ఒక్కొక్కడికి మక్కెలు విరగ్గొట్టి కింద కూర్చోబెడతాను" అంటూ పవన్ కల్యాణ్ వార్నింగ్ ఇచ్చారు.

# వివాదంలో మాదాపూర్ సీఐ

## - కేబుల్ బ్రిడ్జిపై బర్త్ డే



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** మాదాపూర్ సీఐ గడ్డం మల్లేష్ వివాదంలో చిక్కుకున్నారు. కేబుల్ బ్రిడ్జిపై మాదాపూర్ సీఐ నిబంధనలు ఉల్లంఘనకు పాల్పడినట్లు ఆరోపణలు వస్తున్నాయి. కేబుల్ బ్రిడ్జ్ పై బర్త్ డే పార్టీలు నిషేధం అంటూ గతంలో ప్రకటనలు ఇచ్చారు. తాజాగా అదే కేబుల్ బ్రిడ్జిపై బర్త్ డే పార్టీలో మాదాపూర్ సీఐ మల్లేష్ పాల్గొన్నారు. ప్రమాదాలు జరుగుతున్నందున వంతెనపై పుట్టిన రోజు వేడుకలు చేసుకుంటే చర్యలు తీసుకుంటామంటూ గతంలో ప్రకటనలు ఇచ్చారు. కొద్ది నెలల క్రితమే హెచ్చరికలు జారీ చేశారు. అలాంటి సీఐ సీఐ మల్లేష్ నిబంధనలు ఉల్లంఘించారు. ఆయన వంతెనపై పుట్టిన రోజు వేడుకలు జరుపుకున్న తాలుకు ఫోటోలు వైరల్ కావడంతో నెటిజన్లు ఎద్దేవా చేస్తున్నారు. ఆయన నిబంధనలు తమకు వర్తించవని రుజువు చేశారని అన్నారు. కేబుల్ బ్రిడ్జిపై పార్టీలు చేస్తుంటే సెక్షన్ 188 ప్రకారం శిక్ష అర్హులంటూ గతంలో సీఐ ప్రకటన ఇచ్చారు. ఇకపై ఎవరైనా కేబుల్ బ్రిడ్జిపై వాహనాన్ని నిలిపితే రూ.1000 ఫైన్ విధిస్తామని కూడా వార్నింగ్ ఇచ్చారు. కొంత మంది వాహనదారులు బ్రిడ్జిపై పక్కన వాహనాలు నిలిపి సెల్ఫీలు, ఫోటోలు దిగుతున్నారు. ఈ క్రమంలో తరచూ ప్రమాదాలు జరిగాయి. గత నెల మొదటివారంలో కూడా కేబుల్ బ్రిడ్జిపై వాహనాన్ని నిలిపి సెల్ఫీ తీసుకున్నారు. ఈ క్రమంలో ఓ వ్యక్తి ప్రాణాలు కోల్పోయాడు. ఎప్పుడూ రద్దీగా ఉండే కేబుల్ బ్రిడ్జిపై వాహనదారులు ట్రాఫిక్ రూల్స్ పాటించాల్సి ఉండగా సెల్ఫీల సరదాలో ఎంతో మంది ప్రాణాలు కోల్పోయారు. దీంతో ట్రాఫిక్ పోలీసులు మరోసారి అప్రమత్తం అయ్యారు. ఆ బ్రిడ్జిపై ప్రమాదాలు పూర్తిగా నివారించేలా సహకరించాలని కోరారు. ఎవరైనా నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని గత నెలలో హెచ్చరించారు. బర్త్ డే వేడుకలకు సైతం కేబుల్ బ్రిడ్జిపై అస్సలు అనుమతి లేదని చెప్పారు.

# ములుగు జిల్లాలో గాలి దుమారంతో కూడిన భారీ వర్షం



**ములుగు (ప్రశ్న న్యూస్):** భానుడి భగభగలతో అల్లాడి పోతున్న ములుగు జిల్లా ప్రజలకు కొంత ఉపశమనం కలిగింది. ఆదివారం జిల్లాలో పలు చోట్ల ఓ మోస్తారుగా చిరుజల్లులు కురిశాయి. ఇన్ని రోజులు ఎండ తీవ్రతతో ఇబ్బందులు పడ్డ ప్రజలు చిరు జల్లులతో ఊపిరి పీల్చుకున్నారు. ముఖ్యంగా ఏటూరు నాగారం మండల కేంద్రంలో గాలి దుమారంతో కూడిన భారీ వర్షం కురిసింది. గాలి వేగానికి పలుచోట్ల ఇండ్ల పైకప్పులు ఎగిరిపోయాయి.అకస్మాత్తుగా కురిసిన వర్షంతో పలుచోట్ల పంటలు దెబ్బతిన్నాయి. కాగా, రాగల ఐదురోజులో తెలంగాణలోని పలు ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాపాతం నమోదయ్యే అవకాశం ఉందని హైదరాబాద్ వాతా వరణ కేంద్రం హెచ్చరించింది. ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో కూడిన వర్షాలు కురుస్తాయని పేర్కొంది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేసింది.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588